

పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ II రోజుల పాటు కార్యక్రమాలు

మాతృపార్టీలోకి రావాలి..

కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి

రాహుల్‌గాంధీని ప్రధానిగా

చూడటమే లక్ష్యం

వైఎస్ హయాంలో గాంధీపథం

ద్వారా విస్తృత సేవలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: దేశశాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల రక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ..

IIలో..



కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 13, అక్టోబర్ 2026 16 పేజీలు



2లో..

అభివృద్ధిపై చర్చకు సిద్ధమా..?

బీఆర్ఎస్ విమర్శలను ఖండించిన కాంగ్రెస్ నేతలుమెడికల్ కాలేజీ, డబుల్ బెడ్‌రూం ఇళ్లు, ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణాలతో జగిత్యాల అభివృద్ధికి కృషి చేస్తున్నాం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: బీఆర్ఎస్ పార్టీ దశాబ్ది ఉత్సవాల పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌పై చేసిన విమర్శలను కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో సోమవారం మున్సిపల్ చైర్మన్ సమీండ్ల వాణి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దినేష్ , జగిత్యాల ఏఎంసీ చైర్మన్ నారాయణరెడ్డి, టిపిసిసి కార్యదర్శి బండ శంకర్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి భూషణం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సమీండ్ల వాణి మాట్లాడుతూ అభివృద్ధి పనులపై చర్చించకుండా వ్యక్తిగత విమర్శలకు దిగడం సరికాదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జగిత్యాల నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు చేపట్టామని, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ వాటిని ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లకు రూ.30 కోట్ల నిధులు.. డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం కోసం రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని జగిత్యాలకు తీసుకొచ్చి ..



పుష్కరాల పనులు గడువులోగా పూర్తి చేయాలి

అధికారులకు ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ ఆదేశం

పెద్దపల్లి ఏర్పాట్లపై కార్యాచరణ రూపొందిస్తున్నాం: కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: గోదావరి పుష్కరాలు2027ను ప్రశాంతంగా నిర్వహించి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ అధికారులను ఆదేశించారు. సోమవారం దేవాదాయ కమిషనర్ హనుమంతరావుతో కలిసి వివిధ జిల్లాల కలెక్టర్లు, శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఏర్పాట్ల పురోగతిని సమీక్షించారు. పెద్దపల్లి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుంచి కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు. భూసేకరణ, పుష్కర ఘాట్ల అభివృద్ధి, రహదారుల నిర్మాణం, మొలిక వసతులు, అదనపు పనుల ప్రతిపాదనలు, టెండర్ల స్థితిగతులను సమీక్షించిన ప్రిన్సిపల్ సెక్రటరీ.. పనుల్లో జాప్యం జరగకుండా శాఖల మధ్య సమన్వయం పెంచాలని సూచించారు. ప్రతి పనికి ..

16లో..



16లో..

బ్యాంకులు, ఏటీఎంల భద్రతలో నిర్లక్ష్యం వద్దు

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సీసీ కెమెరాలు, అలారం వ్యవస్థలు తప్పనిసరి.. శ్రీబ్యాంకు అధికారులతో సమీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: బ్యాంకులు, ఏటీఎంల వద్ద నేరాలను అరికట్టేందుకు బ్యాంకు అధికారులు, సిబ్బంది పోలీసులతో సమన్వయంతో పనిచేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌ల ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, వివిధ బ్యాంకుల అధికారులతో భద్రతా ప్రమాణాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలో పెద్దపల్లి జోన్‌లో 109 బ్యాంకులు, 79 ఏటీఎం కేంద్రాలు, మంచిర్యాల జోన్‌లో 109 బ్యాంకులు, 89 ఏటీఎం కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ప్రతి ఏటీఎంలో 24 గంటల సెక్యూరిటీ గార్డు, నాణ్యమైన సీసీ కెమెరాలు, అలారం వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. పోలీసుల భద్రతా తనిఖీల్లో కొన్ని కేంద్రాల్లో నాణ్యత లేని కెమెరాలు, సెక్యూరిటీ గార్డులు లేని పరిస్థితులు గుర్తించామని పేర్కొన్నారు. బ్యాంకు ప్రవేశ ద్వారం వద్ద డీఎఫ్ఎండీ, సెక్యూరిటీ గార్డులకు హెచ్‌హెచ్ఎండీ అందుబాటులో ఉంచాలని, గార్డుల ఫొటోలు, వ్యక్తిగత వివరాలను రికార్డుల్లో భద్రపరచాలని సూచించారు. దోపిడీలు, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేలా బ్యాంకు ఉద్యోగులకు..

పత్తి రైతులకు మద్దతు ధర అందేలా పకడ్బందీ చర్యలు



5లో..

51,400 ఎకరాల్లో పత్తి సాగు..

5.14 లక్షల క్వింటాళ్ల దిగుబడి అంచనా

కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి: కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: జిల్లాలో రానున్న పత్తి దిగుబడిని దృష్టిలో ఉంచుకుని 202627 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించి కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ బి. రాములుతో కలిసి నిర్వహించిన సమీక్షలో పత్తి కొనుగోళ్లకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లాలో 51,400 ఎకరాల్లో పత్తి సాగు జరిగిందని, దాదాపు 5,14,000 క్వింటాళ్ల దిగుబడి రావచ్చని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. అక్టోబర్ రెండో పక్షం నుంచి పత్తి మార్కెట్‌కు..

నిండా నిర్లక్ష్యం ... విద్యుత్ షాక్....

చికిత్స జాప్యం తో యువకుడి మృతి

సర్పంచ్‌తో పాటు నలుగురిపై కేసు

ఘటనపై పోలీసుల ఎఫ్ఐఆర్

విద్యుత్ మరమ్మత్తు సమయంలో ప్రమాదం

చిగురుమామిడి, ప్రభాత వార్త : చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూరు గ్రామంలో వీధి దీపాల ఏర్పాటు పనుల నిమిత్తంలో భాగంగా విద్యుత్ షాక్‌కు గురైన కత్తెరమల్ల రమేష్ అను యువకుడు చికిత్స జాప్యం తో మృతి చెందిన ఘటనపై మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. గ్రామ సర్పంచ్ సాంబారి భారతమ్మ, సాంబారి కొమురయ్య, బావండ్ల కళ్యాణ్, పందిపెల్లి నిఖిల్ తో పాటు సంబంధిత విద్యుత్ లైన్ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా మరణం సంభవించిందనే అభియోగాలపై భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) సెక్షన్ 106(1), సెక్షన్ 3(5) కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పత్రాల్లో పేర్కొన్నారు. ఎఫ్ఐఆర్ ప్రకారం, ఈ నెల 6వ తేదీన ఉదయం 10 గంటల సమయంలో ముల్కనూరు గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. వీధి దీపాల ఏర్పాటు కోసం విద్యుత్ స్తంభాలపై పని చేస్తుండగా రమేష్ విద్యుత్ షాక్‌కు గురై, కాలిన గాయాలతో కిందపడినట్లు ఫిర్యాదులో వివరించారు. తొలుత కరీంనగర్ మెడికేర్ ఆసుపత్రికి,



అనంతరం హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినప్పటికీ, అక్టోబర్ 12న ఉదయం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎఫ్ఐఆర్‌లో నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. తన సోదరుడుని బలవంతంగా ఇంటికి వచ్చి విద్యుత్ మరమ్మత్తు పనుల కోసం తీసుకువెళ్లి కనీస నిబంధనలు పాటించకుండా ఉజ్వల భవిష్యత్తు ఉన్న నా సోదరుడి భవిష్యత్తు నాశనం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని సోదరుడు కత్తెరమల్ల నరేష్ కోరుతున్నాడు. ప్రమాదానికి కారకులైన వారు కనీసం హాస్పిటల్ లో మెరుగైన చికిత్స చేయించక పోవడం వలనే తన తమ్ముడు చనిపోయినట్లు మృతుడి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. గ్రామం లో విషాద ఛాయలు అలుముకున్నాయి. అందరితో కలివిడిగా ఉండే రమేష్ మరణం పట్ల గ్రామస్థులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అవగాహన

జూలపల్లి,ప్రభాతవార్త: జూలపల్లి మండలం అబ్బాపూర్, వడుకపూర్ రైతు వేదిక ల నందు ఎల్ నినో ప్రభావం వల్ల యాసంగి వ్యవసాయ ఆధారిత పంటల మార్పిడిపై అవగాహన కార్యక్రమం, రాబోయే యాసంగి లో నీటి వనరుల లభ్యత, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు నేస్తం కార్యక్రమం లో భాగంగా రైతులకు అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా సి ఎస్ సంజయ్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, అధిక నీరు అవసరమయ్యే వరి పంట సాగును తగ్గించి,అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు.వరి సాగుకు వినియోగించే నీటితో ఇతర ప్రత్యామ్నాయ పంటలైన ఆయిల్ పామ్,కూరగాయలు,అపరాల పంట లైన పెసర,మినుము,బబ్బెర, ఉలవలు,నూనెగింజల పంటలైన నువ్వులు, వేరుశనగ, ప్రొద్దుతిరుగుడు,కుసుమ వంటి పంటలను సాగు చేసుకోవాలని తెలిపారు.నీటిని పొదుపుగా వినియోగించేందుకు బిందు సేద్యం,తుంపర సేద్యం పద్ధతులను అనుసరించాలని,ఇంకుడు గుంతలను నిర్మించడం ద్వారా భూగర్భ జలాల పెంపునకు కృషి చేయాలని సూచించారు.అలాగే రాబోయే కాలంలో పశుగ్రాస కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు వానాకాలం వరి పంట కోత అనంతరం వరి గడ్డిని తగలబెట్టకుండా గడ్డి చుట్టలుగా కట్టి నిల్వ చేసుకోవాలని సూచించారు.పచ్చి పశుగ్రాసం కోసం



జొన్న,సూపర్ నేపియర్,హెడ్జ్ లూసర్న్,బర్సీమ్,అలసంద,మొక్కజొన్న వంటి పశుగ్రాస పంటలను సాగు చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ధూళికట్ట సింగిల్ విండో ఛైర్మెన్ పుల్లూరి వేణు గోపాల్ రావు,మండల పశువైద్యాధికారి అభిలాష్ రెడ్డి,ఎపిఎం శ్రీధర్, సిసి లు ఆనంద్,ఎఈఓ లు జి. కిరణ్మయి, టి. రాకేష్, డి. శ్రీవాణి, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

కోతుల బాధ భరించలేకపోతున్నాం.. దారి చూపండి!

ప్రజావాణిలో గ్రామస్తుల వినతి

మల్యాల ,ప్రభాతవార్త; నిత్యం కోతుల బాధలు భరించలేక పోతున్నాం,,,, ఇంటి నుండి బయటకు వెళ్లాలన్నా. ఇంట్లో ఉన్నా,,, పంట చేలకు వెళ్లాల న్నా,,, పనులు చేసుకోవాలన్నా కోతులతో బాధలు తప్పడం లేదని వాటికి ఆహారానికి పండ్ల ఫలాల మొక్కలను నాటి కోతులకు దారి చూపి, ప్రజలకు తక్షణ రక్షణ చర్యలు తీసుకోవాలని సోమవారం జరిగిన మల్యాల ప్రజావాణి కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు అధికారులకు విన్నవించుకున్నారు, మల్యాల తో పాటు చుట్టుపక్కల గ్రామాలలో కోతుల సంఖ్య విపరీతంగా పెరిగిందని, గుంపులుగా కోతులు బయలుదేరి ప్రజలపై దాడులకు పాల్పడుతున్నాయని దీంతో ప్రజలు భయాందోళన లతో జీవిస్తున్నారని, కోతుల బెడద తగ్గించేందుకు ఈజీఎస్, హరితహారం కార్యక్రమాలలో పండ్ల మొక్కలను నాటి చర్యలు తీసుకుంటే కొంతలో కొంతైనా కోతుల బెడద తగ్గే అవకాశం ఉందని, అంతేకాకుండా ప్రజలను పట్టిపీడిస్తున్న కోతులను తరలించేందుకు తక్షణ చర్యలు తీసుకుని కోతుల బారి నుండి ప్రజలకు రక్షణ చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా మల్యాల మాజీ ఎంపిటిసి రాచర్ల రమేష్ తో పాటు ఉంగరాల వేణు , జున్నుమధు, కొక్కుల చంద్రశేఖర్, నరేష్ లు ప్రజావాణి నోడల్ అధికారికి వినతి పత్రం అందజేశారు,

ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్న సర్పంచ్

మల్యాల, ప్రభాతవార్త: మల్యాల మండలం, ఓబులాపూర్ గ్రామం లో గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు గ్రామ సర్పంచ్ గ్యాతం కుమార్ నెరవేర్చుకున్నారు, గ్రామానికి చెంది న తొట్ల మల్లేశం ఇంటి వద్ద నుండి వీరబత్తిని శేఖర్ ఇంటి వరకు ఎన్నో ఏళ్లుగా కనీసం వీధి దీపాలు లేక ఇబ్బందులు పడుతున్నందున ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు సోమవారం నాలుగు విద్యుత్ స్తంభా లను సర్పంచ్ కుమార్ ఏర్పాటు చేయించారు, వీటికి విద్యుత్ తీగలను అమర్చి దసరా పండుగ లోగా విద్యుత్ దీపాలను వెలిగించ నున్నట్లు సర్పంచ్ కుమార్ చెప్పారు, ప్రజల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని ఈ సందర్భంగా సర్పంచ్ తెలిపారు, కాగా, సర్పంచ్ కుమార్ విద్యుత్ స్తంభాల ను దగ్గర ఉండి పనులు జరిపించి హామీని నిలబెట్టుకుంటున్నందుకు పలువురు హర్షం వ్యక్తం చేశారు,



మ్యాడంపల్లిలో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

మల్యాల, ప్రభాతవార్త; మల్యాల మండలం మ్యాడంపల్లి గ్రామానికి చెందిన తైదల సాహిత్ (16) ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థి ఆదివారం అర్ధరాత్రి తన ఇంటిలోని బెడ్ రూమ్ లో సీలింగ్ ఫ్యాన్ కు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు మల్యాల ఎస్ఐ సందీప్ తెలిపారు, సాహిత్ ఈ విద్యా సంవ త్సరం మేడిపల్లిలోని గురుకుల పాఠ శాలలో చేరగా, హాస్టల్ వదిలి గత రెండు నెలల నుండి ఇంటి వద్దనే ఉంటున్నాడని, తిరిగి హాస్టల్ కు వెళ్లకుండా చదువుపై ఆసక్తి లేక మానసిక



అభివృద్ధిపై చర్చకు సిద్ధమా..?

బీఆర్ఎస్ విమర్శలను ఖండించిన కాంగ్రెస్ నేతలుమెడికల్ కాలేజీ, డబుల్ బెడ్‌రూం ఇళ్లు, ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణాలతో జగిత్యాల అభివృద్ధికి కృషి చేస్తున్నాం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: బీఆర్ఎస్ పార్టీ దశాబ్ది ఉత్సవాల పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌పై చేసిన విమర్శలను కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో సోమవారం మున్సిపల్ చైర్మన్ సమీండ్ల వాణి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దినేష్ , జగిత్యాల ఏఎంసీ చైర్మన్ నారాయణరెడ్డి, టిపిసిసి కార్యదర్శి బండ శంకర్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి భూషణం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సమీండ్ల వాణి మాట్లాడుతూ అభివృద్ధి పనులపై చర్చించకుండా వ్యక్తిగత విమర్శలకు దిగడం సరికాదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జగిత్యాల నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు చేపట్టామని, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ వాటిని ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లకు రూ.30 కోట్ల నిధులు.. డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం కోసం రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని జగిత్యాలకు తీసుకొచ్చి సుమారు రూ.30 కోట్ల నిధులు మంజూరు చేయించడంలో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ కీలక పాత్ర పోషించారని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. మాతా శిశు సంరక్షణ ఆసుపత్రి, క్రిటికల్ కేర్ ఆసుపత్రి నిర్మాణం వంటి పనులను కూడా ఆయన కృషితోనే చేపట్టినట్లు వివరించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నారని చెప్పారు. జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ దినేష్ మాట్లాడుతూ సారా కోసం అధికారంలోకి రావాలా.. హోటళ్లు కట్టుకోవడానికా? బీఆర్ఎస్ నాయకుల వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ కాంగ్రెస్ నేతలు వ్యంగ్యాస్త్రాలు సంధించారు. సారా కావాలంటూ బీఆర్ఎస్ నాయకులు నృత్యాలు చేశారని, అసలు వారు అధికారంలోకి రావాలనుకుంటున్నది ప్రజల కోసం కాదా? భూములు కబ్జా చేయడానికా? అని ప్రశ్నించారు. కేటీఆర్ అధికారంలోకి రావాలంటూ వ్యాఖ్యలు చేయడాన్ని ప్రస్తావిస్తూ, వచ్చి ఫైవ్‌స్టార్ హోటళ్లు నిర్మించుకోవడానికా? అంటూ ఎద్దేవా చేశారు. సంజయ్‌కుమార్ ఎంతోమందికి కంటి చూపు కల్పించేందుకు కృషి చేశారని, ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కాంగ్రెస్ తన బలాన్ని చాటుకుందని పేర్కొన్నారు.నారాయణరెడ్డి,బండ శంకర్ గిరి నా భూషణం మాట్లాడుతూ గతాన్ని గుర్తు చేసుకోవాలి.. జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంతను ఉద్దేశించి కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, ఆమె తమకు బిడ్డతో సమానమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌పై విమర్శలు చేసే ముందు గతంలో జరిగిన పరిణామాలను గుర్తు చేసుకోవాలని సూచించారు. వ్యక్తిగత విమర్శల కంటే అభివృద్ధి అంశాలపై మాట్లాడితే ప్రజలకు మేలు జరుగుతుందని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, జగిత్యాల జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు కోసం ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ కృషి చేశారని, అవసరమైన నిధుల మంజూరుకు ప్రయత్నించారని పేర్కొన్నారు. అదేవిధంగా సుమారు రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని చెప్పారు.బీఆర్ఎస్ నాయకులు అభివృద్ధి పనులపై దృష్టి సారించకుండా ఎమ్మెల్యేపై విమర్శలు చేయడానికే పరిమితమవుతున్నారని ఆరోపించారు. సంజయ్‌కుమార్‌పై మాట్లాడే ముందు గతంలో తాము అధికారంలో ఉన్నప్పుడు చేసిన పనులు, ప్రస్తుత పరిస్థితులను బేరీజు వేసుకోవాలని సూచించారు.పాఠశాలలు మూతపడ్డాయన్న ఆరోపణలకు ఆధారాలేవీ? ధర్మపురి నియోజకవర్గంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో తమపై పలు కేసులు పెట్టించారని 0ఆరోపించారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ప్రోత్సహిస్తూ, వారికి అండగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు సతీష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దుమాల రాజ్ కుమార్, కౌన్సిలర్ కూతురు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.రు.



ఊటూర్ లో ఉచిత మెగా వైద్య శిబిరం

మానకొండూర్, ప్రభాతవార్త :

మండలంలోని ఊటూర్ గ్రామంలో కరీంనగర్, రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పూర్వ జిల్లా గవర్నర్, సొసైటీ మాజీ చైర్మన్ ముద్దసాని ప్రదీప్ రెడ్డి, ముద్దసాని ప్రమోద్ రెడ్డి,లక్ష్మా రెడ్డి సోదరుల తల్లి కీ.శే. ముద్దసాని వసుమతి దేవి స్మారకార్థం ఉచిత మెగా వైద్య శిబిరం సోమవారం నిర్వహించారు. కరీంనగర్, రామగుండం లయన్స్ క్లబ్స్, రేకుర్తి ఐ హాస్పిటల్, వెంకటాద్రి హాస్పిటల్ వారి సౌజన్యంతో ఊటూరు గ్రామంలో నిర్వహించిన ఉచిత మెగా కంటి, దంత వైద్య, జనరల్ ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన లభించింది.ఈ ఉచిత వైద్య శిబిరంలో 167 మందికి కంటి పరీక్షలు, దంత చికిత్సలు నిర్వహించి ఉచితంగా కళ్ల అందాలు, మందులను అందించారు. అలాగే వైద్య పరీక్షల కోసం విచ్చేసినటువంటి రోగులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. వైద్య పరీక్షలు నిర్వహించగా ఇందులో 30 మందికి కంటి ఆపరేషన్ కోసం రేకుర్తి కంటి ఆసుపత్రి తరలించి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించనున్నట్లు



నిర్వాహకులు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ప్రోగ్రామ్ చైర్మెన్ లయన్ పెద్ది విద్యాసాగర్ పీఎంజేఫ్,పిఆర్సీ,ప్రోగ్రామ్ కో చైర్మెన్ లయన్ చీర్లవంచ సంపత్ కుమార్,ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ లయన్ ముద్దాసాని ప్రదీప్ రెడ్డి,లయన్ మ్యాదం శివకాంత్ పీఎంజేఫ్ కరీంనగర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ బట్టు వినోద్ ఎంజేఫ్, కార్యదర్శి లయన్ మేతుకు కృష్ణ చైతన్య ఎంజేఫ్,కోశాధికారి లయన్ టి. కార్తీక్రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ బంక్క కళావతి,కార్యదర్శి లయన్ కాజంపురం జయప్రద,కోశాధికారి లయన్ వడ్లకొండ ఉమారాణి, నాయకులు ఎడ్ల సతీష్, సిరి శెట్టి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, ఆప్, కాక్రోజ్ లు దేశద్రోహుల పార్టీలు దేశ ప్రతిష్టత దెబ్బతీసేందుకు ప్రతిపక్షాల కుట్ర

కేంద్ర ఫిలిం బోర్డు సభ్యుడు రాపాక ప్రవీణ్

మానకొండూర్, ప్రభాతవార్త:

కాంగ్రెస్, ఆప్ కాక్రోచ్ లు దేశద్రోహుల పార్టీ అని, దేశ ప్రతిష్టతను దెబ్బతీసేందుకు కాంగ్రెస్, ఆప్, కాక్రోజ్ పార్టీలు పనిచేస్తున్నాయని కేంద్ర ఫిలిం బోర్డ్ సభ్యుడు, బిజెపి నేత రాపాక ప్రవీణ్ అన్నారు. సోమవారం మానకొండూర్ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశ ంలో రాపాక ప్రవీణ్ మాట్లాడుతూ నరేంద్ర మోడీకి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక రాహుల్ గాంధీ ఓటు చోరి అనే అబద్ధము అంశాన్ని తీసుకొచ్చారన్నారు. దేశంలో 95 కోట్ల మంది ఓటర్లు ఉంటే ఇప్పటికే 82 కోట్ల మంది ఓటర్లుగా 88 శాతం మంది నమోదు అయ్యారని, ఇంకా నమోదు చేసుకునే అవకాశం కూడా ఉందన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ గతంలో ఈ దేశంలో 8 సార్లు నిర్వహించారు అని అత్యధికంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడే 07 సార్లు ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ ను ప్రతిపక్ష నాయకులు సచిన్ పైలెట్, శశితరుర్ వంటి నేతలు ఎస్ ఐ ఆర్ వల్లనే బోగస్ ఓట్లు తొలగిపోయాయని కొనియాడారని గుర్తు చేశారు. స్థానిక కాంగ్రెస్ నేతలు ఎస్ఐఆర్ ప్రక్రియ జరిగేటప్పుడు పోలింగ్ బూత్ లలో దరఖాస్తు ఫారం లో నింపుతూ ప్రతి వారంలో సమావేశానికి హాజరైనారని ఏ గ్రామంలో ఎన్ని ఓట్లు తీసివేశారో చెప్పాలని డిమాండ్ చేశారు . ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రను ప్రజలందరూ గమనిస్తున్నారని దేశంలో మరోసారి నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వమే



అధికారంలోకి రాబోతుందని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు రావుల శంకరాచారి, జిల్లాల రాజమౌళి, ఓవిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మియాపూరం లక్ష్మ ణ చారి, మండల ప్రధాన కార్యదర్శులు భాషబోయిన ప్రదీప్ యాదవ్, శీలం కుమార్, పోచంపల్లి సర్పంచ్ అంబటి స్వామి, దెవంపల్లి ఉప సర్పంచ్ దాడి కార్తీక్,మాజీ మండల ప్రధాన కార్యదర్శి వంగళ ఆంజనేయులు, కత్తి ప్రభాకర్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు పోచంపల్లి శ్రీనివాస్, మర్రి ఆంజనేయులు, గాడిచెర్ల భూమయ్య, మార్కొండ రమేష్ పటేల్ ,మాచర్ల కోటేశ్వర్, మండల కార్యదర్శులు నందగిరి బలరాం, ఆరేపల్లి సునంద్ కుమార్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు అడప రవి, బీజేవైఎం జిల్లా నాయకులు తాడూరి కిరణ్ రెడ్డి, మడ్డీ రాకేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు కొండ్ర వరప్రసాద్, కాల్వ సాయికుమార్ పాల్గొన్నారు.

బాదిత కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

.ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఇంద్రారెడ్డి

చిగురుమామిడి, ప్రభాత వార్త

:చిగురుమామిడి మండలంలోని చిన్నముల్కనూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముప్పిడి జయప్రకాష్ రెడ్డి తండ్రి విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఇంద్రారెడ్డి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితెల సతీష్ కుమార్ సోమవారం పరామర్శించారు.ఇంద్రారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. అనంతరం వారి మృతికి గల కారణాలను,కుటుంబ పరిస్థితులను అడిగి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, సమాజంలో ఉన్నత స్థానాల్లో నిలిపిన మహోన్నత వ్యక్తి ఇంద్రారెడ్డి అని కొనియాడారు. అలాంటి ఆదర్శవంతమైన మంచి మనిషి ఈరోజు మన మధ్య లేకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం



చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, గవ్వ వంశీధర్ రెడ్డి, మెడికేర్ హాస్పిటల్ చైర్మన్ ముప్పిడి రాజశేఖర్ రెడ్డి,మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య,గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర తిరుపతి, మాజీ సర్పంచ్ ముప్పిడి నరసింహారెడ్డి,నాయకులు పెసరి రాజేశం,బూస ఆయిలయ్య,ముప్పిడి రాజిరెడ్డి,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై పంటలు పోస్తే,,, ప్రమాదాలకు ఆహ్వానమే

రైతన్నలారా.. ఒక్కసారి ఆలోచించండి.. పంటలు పండించండి, ప్రాణాలను కాపాడండి

మల్లాపూర్ ప్రభాతవార్త:

మల్లాపూర్ మండల రైతన్నలకు మనవి.. రైతులు కష్టపడి పండించిన వరి ధాన్యం, మొక్కజొన్నలను రోడ్లపై ఆరబెట్టడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉంది. రహదారులపై ధాన్యం, మొక్కజొన్నలు పోయడం వల్ల ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. చిన్న నిరక్ష ్యం కూడా అమాయకుల ప్రాణాలను బలితీసుకునే ప్రమాదం ఉందని ప్రతి ఒక్కరూ గుర్తించాలి.రైతన్నలారా.. మీ చెమట చుక్కలతో పండిన పంట మీ కుటుంబానికి జీవనాధారం. అదే పంట కోసం రహదారులను ఆక్రమించడం వల్ల ఇతరుల ప్రాణాలకు ముప్పు కలగకూడదు. పంటలను ఆరబెట్టుకోవడానికి ఖాళీ స్థలాలను, పొలాల వద్ద అనువైన ప్రదేశాలను వినియోగించుకోవాలని విజ్ఞప్తి.ఒక్కసారి ఆలోచించండి.. ప్రమాదం జరిగిన తర్వాత పోయిన ప్రాణాలను తిరిగి తీసుకురాలేం. పంటను మళ్లీ పండించుకోవచ్చు.. కానీ ఒక మనిషి ప్రాణాన్ని తిరిగి తీసుకురాలేం. రైతు కష్టం ఎంత విలువైనదో, ప్రజల ప్రాణాలు కూడా అంతే విలువైనవి.మంచి మాట.. మనసుకు హత్తుకునే కోటిరైతన్నా.. నీ పంట పది మందికి అన్నం



పెట్టాలి.. నీ నిరక్ష ్యం ఒక్కరి ఇంట్లో కన్నీళ్లు నింపకూడదు. పంటలు పండిద్దాం.. ప్రాణాలను కాపాడుదాం.. రోడ్లను ప్రజల ప్రయాణానికి వదిలేద్దాం!"ప్రజల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత. రైతన్నలు ఈ విషయాన్ని అర్థం చేసుకుని రహదారులపై ధాన్యం, మొక్కజొన్నలు ఆరబెట్టకుండా సహకరించాలని ప్రజలు కోరుతున్నారు.రైతు కష్టం గౌరవిద్దాం.. ప్రయాణికుల ప్రాణాలు కాపాడుదాం.. ప్రమాదరహిత రహదారుల కోసం ప్రతి ఒక్కరం బాధ్యతగా వ్యవహరిద్దాం!

ప్రభుత్వ విప్ చిత్ర పటానికి పాలాభిషేకం

మెట్పల్లి రూరల్,ప్రభాతవార్త:



మండలంలోని కోనరావుపేటసిరికొండ గ్రామాల మధ్య లింక్ రోడ్డు మంజూరు ఇప్పించిన వేములవాడ శాసన సభ్యులు,ప్రభుత్వ విఫ్ ఆది శ్రీనివాస్,జువ్వాడి నర్సింగరావు, కొమిరెడ్డి కరం చిత్ర పటానికి కోనరావుపేట గ్రామంలో గ్రామస్తులు సోమవారం పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ మారు గంగారెడ్డి,ఉప సర్పంచ్ జక్కని పరందాములు,నాయకులు పెంట ప్రవీణ్,ఆనంద్ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గాయత్రీదేవి అలంకరణలో అమ్మవారు



ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:

ఇబ్రహీంపట్నం గ్రామ పంచాయతీ ఆవరణలో నెలకొల్పిన అమ్మవారు ఈరోజు గాయత్రీ దేవి రూపంగా భక్తులకు దర్శనమిచ్చారు. జ్ఞానానికి మూలంగా భక్తులు భావిస్తారు. ఆమెను సరస్వతీ దేవి, సావిత్రి దేవి స్వరూపాలతో కూడా అనుసంధానిస్తారు.సాంప్రదాయ చిత్రాలలో గాయత్రీ మాతను ఐదు ముఖాలతో, పది చేతులతో, కమలాసనంపై ఆసీనురాలిగా చిత్రిస్తారు. ఈ రూపం దైవిక జ్ఞానం, శక్తి, ధర్మం వంటి భావాలను సూచిస్తుంది. గ్రామ ప్రజలు గాయత్రీ దేవి రూపంలో ఉన్న అమ్మవారిని దర్శించి భక్తితో పులకరించిపోయారు.

చంద్రప్రభ వాహనంపై శ్రీదేవి, భూదేవి సహిత వెంకటేశ్వర స్వామి

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త



:దసరా శరన్నవరాత్రులలో భాగంగా ఇబ్రహీంపట్నంలో ఈ రోజు శ్రీదేవి, భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి వారు చంద్రప్రభ వాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తులు స్వామి వారికి మంగహారతుతో స్వాగతం పలుకుతూ స్వామి వారిని దర్శించుకున్నారు.

శిలాఫలకం ధ్వంసం

మెట్పల్లి రూరల్,ప్రభాతవార్త:



మండలంలోని కొండ్రికర్ల గ్రామంలో అభివృద్ధి పనుల కోసం వేసిన శిలాపలకం ధ్వంసం అయిన ఘటన సోమవారం జరుగగా..ఎవరైనా పని కట్టుకుని కూల్చివేశారా?, ప్రమాదవ శాత్తు జరిగిందా తెలియాల్సి ఉంది.వివరాల్లోకి వెలితే..కొండ్రికర్ల గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం నిర్మాణానికి గత బిఆర్ఎస్ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు హయంలో శిలా పలకం వేసి అభివృద్ధి పనులు ప్రారంభించగా..ప్రస్తుతం ఆరోగ్య ఉప కేంద్రం భవన నిర్మాణ పనులు జరుగుతున్న తరుణంలో శిలా పలకం ధ్వంసం కావడం పట్ల,రాజకీయ కక్ష ్యలతో జరిగిందా అని గ్రామస్తులు పలు రకాలుగా చర్చించు కుంటున్నారు.కాగా ఇదే గ్రామంలో గత నాలుగు నెలల క్రితం కల్వకుంట్ల విద్యాసాగర్ ఎమ్మెల్యే గా ఉన్నపుడు వేసిన శిలా పలకం ధ్వంసం కావడం చర్చ నీయాంశం.శిలా పలకాల ధ్వంసం పట్ల అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

220 కేవీ కథలాపూర్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి

జనవరి 10, 2027 నాటికి పనులు పూర్తి చేసి

విద్యుత్ సరఫరాకు సిద్ధం చేయాలి

కథలాపూర్, ప్రభాతవార్త : జగిత్యాల జిల్లా పరిధిలో నిర్మాణంలో ఉన్న 220 కేవీ కథలాపూర్ సబ్‌స్టేషన్ పనులను టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనుల పురోగతిని సమీక్షించారు. అలాగే 132 కేవీ కోరుట్ల సబ్‌స్టేషన్‌ను తనిఖీ చేసి విద్యుత్ సరఫరా పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా 220 కేవీ కథలాపూర్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులను వేగవంతం చేసి, 2027 జనవరి 10వ తేదీ నాటికి పనులు పూర్తిచేసి విద్యుత్ సరఫరాకు అందుబాటులోకి తీసుకురావాలని, సంబంధిత ట్రాన్స్‌కో అధికారులను, కాంట్రాక్టర్‌ను సీఎండీ ఆదేశించారు. పనుల్లో జాప్యం జరగకుండా అదనపు కార్మికులను నియమించుకొని, నిర్దేశించిన లక్ష్యాల ప్రకారం పనులు పూర్తి చేయాలని సూచించారు. రాబోయే సీజన్‌లో విద్యుత్ డిమాండ్ పెరిగే అవకాశాలను



దృష్టిలో ఉంచుకొని, ముందస్తు ప్రణాళికతో విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేయాలని ఆయన పేర్కొన్నారు. నిర్మాణ పనుల్లో జాప్యం కారణంగా రైతులు, వినియోగదారులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అవ సరమైన చర్యలు చేపట్టి, నాణ్యమైన, నమ్మకమైన విద్యుత్ సరఫరా అందిం చాలని అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో కాలిపోయిన పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్లను త్వరితగతిన మార్చాలని, రైతులకు అదనపు మోటార్ల వినియోగం వల్ల కలిగే సమస్యలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. విద్యుత్‌ను పొదుపుగా వినియోగించుకునేలా వినియోగ దారులకు సూచనలు చేయాలని తెలిపారు. ఈ తనిఖీలో ట్రాన్స్‌కో కర్సక్షన్ డీఈ హనుమయ్య, ట్రాన్స్‌కో డీఈ సంపత్, జగిత్యాల డీఈ గంగారం, మెట్టుపల్లి డీఈ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ కల్తీపై అనుమానాలు..? తనిఖీలు చేపట్టని అధికారులు?

మేడిపల్లి, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని పెట్రోల్ బంకులో పెట్రోల్ కల్తీ జరుగుతోందనే అనుమానాలకు తావిస్తుంది..? మేడిపల్లి మండల కేంద్రానికి చెందిన జుంబర్తి రాజయ్య అనే వ్యక్తి ఆది వారం ప్రొద్దున పంప్ కు వెళ్లి తన టీవీఎస్ మోపెడ్ వాహనం లో 2 లీటర్ల పెట్రోల్ పోసి పొలం పనులకు వెళ్ళాడు. వాహనం ఎంత ప్రయత్నించినా స్టార్ట్ కాకపోవడం తో మెకానిక్ ను సంప్ర దించాడు. అక్కడ తాను పోయించి నపెట్రోల్ నందు సగం నీళ్ళు రావడం తో అవాక్కయ్యాడు. వాహనదారులకు నాణ్యమైన ఇంధనం అందించాల్సిన బాధ్యత పెట్రోల్ బంకుల నిర్వాహకులపై ఉన్నప్పటికీ ఇంధనంలో కల్తీ జరిగితే వాహనాల ఇంజిన్లు దెబ్బతినడంతో పాటు వినియోగదారులు



ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉంది. పెట్రోల్ నాణ్యత, పరిమాణంపై అను మానాలు వ్యక్తమైతే సంబంధిత అధికారులు బంకులో తనిఖీలు నిర్వహించి, ఇంధన నమూనాలను పరీక్షలకు పంపించాలని వాహనదారులు కోరుతున్నారు. కొలతల్లో తేడాలు, నాణ్యతలో లోపాలు ఉన్నాయా అనే అంశాలను పరిశీలించి నిజానిజాలు వెల్లడించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. వినియోగ దారుల ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకొని సంబంధిత శాఖ అధికారులు స్పందించాలని, అక్రమాలు నిర్ధారణ అయితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

కోరుట్లకు వచ్చిన పద్మశాలి సంఘం అధ్యక్షులు పల్లికాటి రాజకుమార్

కోరుట్ల, ప్రభాతవార్త :

పద్మశాలీల చైతన్యం కొరకు తెలంగాణ 33 జిల్లాల లో పర్యటనలో భాగంగా కోరుట్ల పట్టణానికి రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు పల్లికాటి రాజకుమార్ వచ్చారు. ఈ సందర్భంగా కోటి నవదుర్గ దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం పద్మశాలి సంఘ భవనంలో సమావేశం లో రాష్ట్ర అధ్యక్షులు వల్లికాటి రాజకుమార్, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ సమక్షంలో నూతన కమిటీ నీ ప్రకటించారు. రాష్ట్ర పద్మశాలి సంఘ ఉపాధ్యక్షుడిగా గడ్డం మధు, రాష్ట్ర పద్మశాలి సంఘం కార్యదర్శిగా గుడ్ల మనోహర్,రాష్ట్ర పద్మశాలి మహిళా విభాగం రాష్ట్ర ఉపద్యక్షులు గా మచ్చ కవిత, పద్మశాలి యువజన సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా ఎక్కల్ దేవి నవీన్ నియమించారు.



ఈ సమావేశంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు గుంటుక ప్రసాద్, దేవాలయ దేవాలయ అధ్యక్షులు జిల్లా ధనుంజయ్, రాష్ట్ర నాయకులు ముల్కప్రసాద్, ప్రధాన కార్యదర్శి బండ్ల రవికుమార్, యువత ఉపాధ్యక్షుడు జక్కుల ప్రవీణ్, పద్మశాలి సంఘం కార్యవర్గం, పద్మశాలి నాయకులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న మున్సిపల్ కౌన్సిలర్ సునీత రాజశేఖర్

అండగా నిలిచి అంత్యక్రియలు చేసిన వైనం

కోరుట్ల, ప్రభాతవార్త : కోరుట్ల పట్టణంలోని ప్రకాశం రోడ్డు కు చెందిన ఓ వ్యక్తి జగిత్యాల సివిల్ ఆస్పత్రిలో మృతి చెందారు. స్థానికుల వివరాల ప్రకారం ప్రకాశం రోడ్డు కు చెందిన గండూరి జ్ఞానేశ్వర్ (60) ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆయన ఆధార్ కార్డు తో వారి కుటుంబ సభ్యులకు, స్థానిక కౌన్సిలర్ దాసరి సునీత రాజశేఖర్ కు ఆస్పత్రి సిబ్బంది సమాచారం అందజేశారు. సమాచారం అందుకున్న కౌన్సిలర్ జ్ఞానేశ్వర్ కుటుంబ సభ్యులకు విషయం తెలిపిన మృతదేహాన్ని తీసుకువెళ్లడానికి రాలేకపోయారు. దీంతో పదో వార్డ్ కౌన్సిలర్ దాసరి సునీత రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆడిపల్లి మహేష్ లు సివిల్ హాస్పిటల్ కి వెళ్లి మృతదేహాన్ని తీసుకొని కోరుట్ల పట్టణంలోని స్మశాన వాటికలో అంత్యక్రియలు చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. విషయం తెలిసిన పలువురుని అభినందించారు



సద్దుల బతుకమ్మ 18 ఆదివారం

విజయదశమి మంగళవారం 20 న జరుపుకోవాలి

నంబి వేణుగోపాల ఆచార్య జ్యోతిష్య, వాస్తు పండితులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ఈనెల 18వ తేదీన సద్దుల బతుకమ్మ నిర్వహించుకోవాలని అదేవిధంగా మంగళవారం 20వ తేదీన విజయదశమి నిర్వహించుకోవాలని ప్రముఖ జ్యోతిష్య వాస్తు పండితులు నంబి వేణుగోపాల ఆచార్య తెలియజేశారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో పండుగల విషయంలో వేణుగోపాల ఆచార్యులను కలిసినప్పుడు పండుగల విశిష్టతలు వివరిస్తూ నిర్వహించుకునే తేదీలను పంచాంగాల ఆధారంగా తెలియజేశారు. హిందూ బంధువులందరూ సమిష్టిగా పండుగలను ప్రశాంతంగా వైభవంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు బోయిని పద్మాకర్, సహాయ కార్యదర్శి గాజోజు సంతోష్ కుమార్ కోశాధికారి మామిడాల రాములు , సత్సంగ్ ప్రముక్ అనుపురం శ్రీధర్ గుడి గోపురాల ప్రముక్ పరంధాము, నగర కార్యదర్శి భూమేష్ తదితరులు పాల్గొన్నారు.



కోరుట్ల వార్త

ఎన్పీడీసీల్ సియండి ఆకస్మిక తనిఖీ

కోరుట్ల, ప్రభాతవార్త :



నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ చైర్మన్ అండ్ మేనేజంగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి ఆకస్మిక పర్యటన లో భాగంగా సోమవారం కోరుట్ల 132/33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ ను తనిఖీ చేశారు. వ్యవసాయ రంగానికి త్రీ ఫేస్ విద్యుత్ సరఫరా తీరును పరిశీలించారు. 33 కేవీ ఫీడర్ల లోడ్ పై సిబ్బంది కి తాగు సూచనలు ఇస్తూ రైతంగానికి నాణ్యమైన అంతరాయం లేని త్రీ ఫేస్ విద్యుత్ సరఫరా చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ తనిఖీ లో మెట్ పల్లి డివిజనల్ ఇంజనీర్ మధుసూదన్, జగిత్యాల డివిజనల్ ఇంజనీర్ టెక్నికల్ గంగారాం, ట్రాన్స్‌కో డివిజనల్ ఇంజనీర్ సంపత్ కుమార్, కోరుట్ల పట్టణ ఏడీఈ భూమేశ్వర్, ఏఈ శ్యామ్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజావాణిలో 8 ఫిర్యాదులు

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల డివిజన్ స్థాయిలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో నాలుగు ఫిర్యాదులు వచ్చినట్లు ఆర్డిఓ జీవాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారి యల్. జీవాకర్ రెడ్డి మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ డివిజన్ కేంద్రంతో పాటు డివిజన్ లోని పలు మండలాల నుండి ప్రజల సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వచ్చారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల డివిజన్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



చంద్రప్రభ వాహనాలపై శ్రీవారు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర అష్టలక్ష్మి ఆలయాల్లో స్వామి వారు చంద్రప్రభ వాహనాలపై ఊరేగారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకార్చనలు చేపట్టారు. స్వామివారి శోభా యాత్రకు మహిళలు మంగళ హారతులో స్వాగతం పలికారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర ఆలయ ఈవో విక్రం గౌడ్, జూనియర్ అసిస్టెంట్ నరసయ్య, ఆలయ చైర్మన్ యతి రాజం నరసయ్య, బురుగు రామస్వామి, పలు ఆలయాల నిర్వాహకులు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



పత్తి రైతులకు మద్దతు ధర అందేలా పకడ్బందీ చర్యలు

51,400 ఎకరాల్లో పత్తి సాగు..

5.14 లక్షల క్వింటాళ్ల దిగుబడి అంచనా

కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి: కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: జిల్లాలో రానున్న పత్తి దిగుబడిని దృష్టిలో ఉంచుకుని 202627 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించి కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ బి. రాములుతో కలిసి నిర్వహించిన సమీక్షలో పత్తి కొనుగోళ్లకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లాలో 51,400 ఎకరాల్లో పత్తి సాగు జరిగిందని, దాదాపు 5,14,000 క్వింటాళ్ల దిగుబడి రావచ్చని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. అక్టోబర్ రెండో పక్షం నుంచి పత్తి మార్కెట్‌కు చేరుతుందని, నవంబర్, డిసెంబర్ నెలల్లో రాక పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. రైతులకు మార్కెట్‌లో మద్దతు ధర లభించని పరిస్థితుల్లో భారత పత్తి సంస్థ ద్వారా కొనుగోళ్లు చేపట్టాలని, పెద్దపల్లి, సుల్తానాబాద్, కమాన్‌పూర్ మార్కెట్ కమిటీల పరిధిలోని గుర్తించిన జిన్నింగ్ మిల్లుల్లో కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రైతు వేదికల్లో వ్యవసాయ విస్తరణ అధికారులు సమావేశాలు నిర్వహించి పత్తి కొనుగోలు నిబంధనలు, నాణ్యత, తేమ పరిమితి, మద్దతు ధర వివరాలను రైతులకు తెలియజేయాలన్నారు. పత్తిని ఆరబెట్టి, శుభ్రంగా తీసుకురావాలని, మంచి పత్తిలో నాసిరకం పత్తిని కలపకుండా జాగ్రత్తలు పాటించేలా అవగాహన కల్పించాలని సూచించారు. కప్పాస్ కిసాన్ యాప్‌లో రైతుల నమోదు, స్లాట్ బుకింగ్, కేంద్రాల ఎంపికపై మార్గనిర్దేశం చేయాలని, మిల్లుల సామర్థ్యానికి అనుగుణంగా స్లాట్లు కేటాయించాలని తెలిపారు. పంట నమోదు ఆధారంగా రైతులకు సమీప కేంద్రాన్ని కేటాయించడంతో పాటు సాఫ్ట్‌వేర్‌లో చూపిన



దిగుబడి కంటే వాస్తవ దిగుబడి ఎక్కువగా ఉన్న సందర్భాల్లో క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా తగిన పరిష్కారం చూపాలని అన్నారు. ఇందుకు వ్యవసాయ విస్తరణ అధికారులకు ప్రత్యేక లాగిన్ సదుపాయం కల్పించి, సాగు విస్తీర్ణం, పంట పరిస్థితి, దిగుబడిని పరిశీలించిన తర్వాత నిబంధనల మేరకు అర్హమైన కొనుగోలు పరిమాణాన్ని సవరించే అవకాశం కల్పించాలని సూచించారు. కౌలు రైతులు, డిజిటల్ సంతకాలు లేని భూములను సాగు చేస్తున్న రైతులు రికార్డుల సమస్యలతో నష్టపోకుండా నమోదు, ధ్రువీకరణ ప్రక్రియను సులభతరం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్లు, తేమ పరీక్ష పరికరాలు, ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు అందుబాటులో ఉంచాలని, విద్యుత్ సరఫరా, అగ్నిమాపక భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పత్తి విక్రయానికి ముందు రైతులు తమ బ్యాంకు ఖాతాలను ఆధార్‌తో అనుసంధానం చేసుకోవాలని, కొనుగోలు చేసిన పత్తికి సంబంధించిన డబ్బులు సకాలంలో జమయ్యేలా భారత పత్తి సంస్థ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మధ్యవర్తుల ద్వారా తక్కువ ధరకు పత్తి విక్రయించి రైతులు నష్టపోకుండా, అర్హులందరికీ కనీస మద్దతు ధర ప్రయోజనం అందేలా సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, వ్యవసాయ అధికారులు, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, తూనికలు కొలతల అధికారి రఘువీర్ సింగ్, అగ్నిమాపక అధికారి అనిల్ కుమార్, మార్కెట్ కమిటీల కార్యదర్శులు, భారత పత్తి సంస్థ ప్రతినిధులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు, ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



ఎల్‌నినోపై రైతులు అప్రమత్తంగా ఉండాలి

యాసంగిలో ఆరుతడి, కూరగాయ పంటల సాగుకు ప్రాధాన్యం

సుల్తానాబాద్/ఎలిగేడు, ప్రభాతవార్త : ఎల్‌నినో ప్రభావాలతో కలిగే దుష్పరిణామాలను దృష్టిలో ఉంచుకొని రైతులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. సోమవారం ధూళికట్ట రైతు వేదికలో దృశ్యశ్రవణ మాధ్యమం ద్వారా మంత్రి, అనుబంధ శాఖల అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. యాసంగి సీజన్‌లో ప్రాజెక్టుల్లో నీటిమట్టాలు తక్కువగా ఉండటం, నీటి లభ్యత పరిమితంగా ఉండే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని రైతులు ఆరుతడి పంటలు, కూరగాయ పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అందుబాటులో ఉన్న నీటి వనరులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని వివరించారు. వ్యవసాయ, విద్యుత్, ఇరిగేషన్, పశువైద్య, ఉపాధి హామీ శాఖల అధికారులు రైతులకు పలు సూచనలు చేసి అప్రమత్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఏడీఏ జక్కుల కాంతారావు, వ్యవసాయ అధికారి ఉమాపతి, తహసీల్దార్ యాకన్న, పశువైద్యాధికారి గంగా ప్రసాద్, విద్యుత్ ఏఈ సంపత్ కుమార్, ఎంపీవో కిరణ్, ఏపీఎం గీత, ధూళికట్ట సర్పంచ్ మారం కొమురయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ వెంకటేశ్వరరావు, విస్తరణ అధికారులు నరేష్, సురేష్, రైతులు పాల్గొన్నారు.

యాసాంగిలో ఆరుతడి పంటలు వేసుకోవాలి

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త

రైతులు యాసంగి పంటలో ఆరుతడి పంటలకు ఎక్కువగా ప్రాధాన్యత ఇవ్వాలని వీడియో కాన్ఫరెన్స్లో తెలంగాణ ముఖ్య కార్యదర్శి సంజయ్ రాజు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు సోమవారం మండలంలోని కునారం కిష్టంపేట రైతు వేదికలో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం ఉండడంతో అధిక నీరు అవసరమయ్యే వరి పంట సాగును తగ్గించి, అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. వరి సాగుకు వినియోగించే నీటితో ఇతర ప్రత్యామ్నాయ పంటలైన ఆయిల్ పామ్, కూరగాయలు, అపరాల పంటలైన పెసర, మినుము, బబ్బెర, ఉలవలు, నూనెగింజల పంటలైన నువ్వులు, వేరుశనగ, ప్రొద్దుతిరుగుడు, కుసుమ వంటి పంటలను సాగు చేసుకోవాలని తెలిపారు. నీటిని పొదుపుగా వినియోగించేందుకు బిందు సేద్యం, తుంపర సేద్యం పద్ధతులను అనుసరించాలని, ఇంకుడు గుంతలను నిర్మించడం ద్వారా భూగర్భ జలాల పెంపునకు కృషి చేయాలని సూచించారు. అలాగే రాబోయే కాలంలో పశుగ్రాస కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు వానాకాలం వరి పంట కోత అనంతరం వరి గడ్డిని తగలబెట్టకుండా గడ్డి మట్టలుగా కట్టి నిల్వ చేసుకోవాలని సూచించారు. పచ్చి పశుగ్రాసం కోసం జొన్న, అలసంద, మొక్కజొన్న వంటి పశుగ్రాస పంటలను సాగు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సంధ్య, ఏపీఎం లవకుమార్, పిఎసి ఎస్ సీఈఓ సి సి రాజకుమారి, ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.





వేసవి నీటి అవసరాల కోసం చెరువుల్లోకి ఎస్సారెస్పీ జలాలు

కాలువకు అడ్డుగా ఉన్న చెట్ల తొలగింపు

పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ప్రజాప్రతినిధులు

పెద్దపల్లి, ప్రభాతవార్త: వేసవిలో ప్రజలకు తాగునీటి కొరత రాకుండా ఎల్లమ్మ గుండమ్మ చెరువులను శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీటితో నింపేందుకు కాలువ పనులు కొనసాగుతున్నాయి. ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు చొరవతో ఎస్సారెస్పీ నుంచి కాలువ ద్వారా నీటిని మళ్లించే ఏర్పాట్లు చేస్తున్నారు. పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లన్న కౌన్సిలర్లతో కలిసి మినీ ట్యాంక్‌బండ్‌లోని ఎల్లమ్మ గుండమ్మ చెరువులకు నీరు చేరే కాలువ పనులను పరిశీలించారు. నీటి ప్రవాహానికి అడ్డంకులు తొలగించేందుకు కాలువకు ఇరువైపులా పెరిగిన చెట్లను జేసీబీతో తొలగిస్తున్నారు. ఈ సందర్భంగా మల్లన్న మాట్లాడుతూ, మున్సిపాలిటీ పరిధిలో వేసవికాలంలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చెరువులను ఎస్సారెస్పీ జలాలతో నింపాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ పనులు సజావుగా సాగేందుకు ఎల్లమ్మ చెరువు పరిసర ప్రాంత రైతులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలనలో కౌన్సిలర్లు జగదీష్, శ్రీకాంత్, అస్లాం, శ్రీలత రాజేందర్, హీన యాబలతో పాటు శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యం

గ్రీవెన్స్ డేలో బాధితుల సమస్యలు విన్నపం

సీపీచట్టప్రకారం సత్వర న్యాయం అందించాలని ఆదేశం

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించి, వారి సమస్యలను చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం అందించడమే లక్ష్యంగా ప్రతి సోమవారం గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ తెలిపారు. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల నుంచి వచ్చిన పలువురు ఫిర్యాదుదారుల సమస్యలను ఆయన స్వయంగా విన్నారు. అనంతరం సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, ఫిర్యాదులపై సమగ్ర విచారణ చేపట్టి చట్టప్రకారం సత్వర పరిష్కారం అందించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించాలని, వారి సమస్యలను ఓపికగా విని అవసరమైన విచారణ జరిపి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు పోలీస్ శాఖపై నమ్మకం కలిగేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన) కె. శ్రీనివాస్ పాల్గొన్నారు.



ప్రజల సౌకర్యార్థం రెండు హైమాస్ట్ లైట్లు ప్రారంభం

11వ వార్డులో వెలుగులు నింపిన కౌన్సిలర్ రెబ్బాస్ మహేష్

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

మెట్‌పల్లి పట్టణంలోని 11వ వార్డులో ప్రజల సౌకర్యార్థం తన స్వంత నిధులతో ఏర్పాటు చేసిన రెండు హైమాస్ట్ లైట్లను వార్డు కౌన్సిలర్ రెబ్బాస్ మహేష్ ఆదివారం రాత్రి ప్రారంభించారు. రాత్రివేళల్లో వెలుతురు సమస్యను తగ్గించి, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఒకటి, హనుమాన్ ఆలయం వద్ద మరొక హైమాస్ట్ లైట్‌ను ఏర్పాటు చేశారు.ఈ లైట్లతో ఆయా ప్రాంతాల్లో రాత్రివేళల్లో వెలుతురు మెరుగుపడి ప్రజలకు సౌకర్యం కలగనుంది.11 వార్డులోని వెంకటరావుపేటలో మౌలిక సదుపాయాల కల్పనకు చేపడుతున్న చర్యలపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్



చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రైసుద్దీన్, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు మైలారపు రాంబాబు, కాంగ్రెస్ కౌన్సిలర్లు, నాయకులు, ముకీం, కార్యకర్తలు, వీడీసీ సభ్యులు బూరం రాజేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

దుబాయ్‌లో ఘనంగా 16వ బతుకమ్మ సంబరాలు

6 వేల మందికి పైగా తెలంగాణ ప్రవాసుల భాగస్వామ్యం..

విదేశీ గడ్డపై తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త

:దుబాయ్‌లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవం ఉట్టిపడేలా ఎమిరేట్స్ తెలంగాణ సాంస్కృతిక, సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 16వ బతుకమ్మ సంబరాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. అక్టోబర్ 11న షబాబ్ అల్ అహ్లీ క్రీడా ప్రాంగణంలో జరిగిన ఈ వేడుకల్లో 6 వేల మందికి పైగా తెలంగాణ ప్రవాసులు పాల్గొన్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు, కోలాటాలు, నృత్యాలతో సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి బాల్కొండ శాసనసభ్యుడు వేముల ప్రశాంత్ రెడ్డి, కోరుట్ల శాసనసభ్యుడు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ముఖ్య అతిథులుగా, దుబాయ్ కాన్సుల్ జనరల్ డాక్టర్ ఇమ్మడి విష్ణు వర్ధన్ రెడ్డి గౌరవ అతిథిగా హాజరయ్యారు. మాజీ శాసనసభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్, ఆశన్నగారి జీవన్ రెడ్డి, గణేష్ బిగాల, షకీల్ అమీర్, సురేందర్ జాజల, భారత రాష్ట్ర సమితి ప్రవాస విభాగ సమన్వయకర్త మహేష్ బిగాల తదితరులు పాల్గొన్నారు.మహిళలు గౌరీదేవికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, బతుకమ్మ పాటలతో వేడుకలకు ప్రత్యేక శోభను తీసుకొచ్చారు. ప్రముఖ సినీ, జానపద గాయని మధుప్రియ తన పాటలతో ప్రేక్షకులను అలరించారు. మాట్ల తిరుపతి, డాక్టర్ కోకిల నాగరాజు, అంజలి పులింతి తదితరుల ఆటపాటలు ఆకట్టుకున్నాయి. చిన్నారుల సాంస్కృతిక నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కేసీఆర్ పాటలకు భారత రాష్ట్ర సమితి నాయకులు ఉత్సాహంగా నృత్యాలు చేయగా, ప్రేక్షకులు కేరింతలతో సందడి చేశారు. పలువురు మహిళలు కేసీఆర్, కేటీఆర్ చిత్రపటాలతో బతుకమ్మలను రూపొందించి తీసుకురావడం విశేషం. వేడుకలకు హాజరైన వారందరికీ నిర్వాహకులు ఉచితంగా భోజన సదుపాయం కల్పించారు.2011 నుంచి నిరంతరంగా బతుకమ్మ వేడుకలుఎమిరేట్స్ తెలంగాణ సాంస్కృతిక, సంక్షేమ సంఘం వ్యవస్థాపకుడు పీచర కిరణ్ కుమార్, అధ్యక్షుడు చీటీ జగదీశ్ రావు మాట్లాడుతూ.. 2011 నుంచి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో నిరంతరంగా బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కొద్దిమందితో ప్రారంభమైన ఈ ప్రయాణం నేడు వేలాది మంది తెలంగాణ ప్రవాసులు పాల్గొనే భారీ సాంస్కృతిక వేడుకగా ఎదిగిందన్నారు.విదేశాల్లో నివసిస్తున్న తెలంగాణ ప్రజల ఐక్యతను పెంపొందించడం, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షి చడం, ఇక్కడ పుట్టి పెరుగుతున్న



పిల్లలకు తెలంగాణ వారసత్వాన్ని పరిచయం చేయడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న తెలంగాణ ప్రవాసులకు అండగా నిలవడానికి సంఘం కృషి చేస్తోందన్నారు.వేడుకలను విజయవంతం చేసిన ఆర్థిక సహకారదారులు, కళాకారులు, మహిళా విభాగం, కార్యవర్గ సభ్యులు, స్వచ్ఛంద సేవకులు, తెలంగాణ కుటుంబాలు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.సిరిసిల్ల చేనేత కళాకారుడి అరుదైన కళాఖండంఈ వేడుకల్లో రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన చేనేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్ రూపొందించిన ప్రత్యేక కళాఖండం మరో ఆకర్షణగా నిలిచింది. వెండి పట్టు దారాలతో ముగ్గురు పాలకుల ముఖచిత్రాలను చేనేత వస్త్రంపై రూపొందించి తెలంగాణ చేనేత కళా వైభవాన్ని చాటిచెప్పారు.సుమారు రెండు మీటర్ల పొడవున్న ఈ కళాఖండం తయారీలో 26 గ్రాముల వెండిని వినియోగించారు. నమూనా రూపకల్పనకు సుమారు 15 రోజులు పట్టగా, మగ్గంపై నేయడానికి 18 నుంచి 20 గంటల సమయం పట్టిందని కళాకారుడు తెలిపారు. దుబాయ్ పాలకునికి అందించేందుకు రూపొందించిన ఈ కళాఖండాన్ని సంఘం ప్రతినిధులు కాన్సుల్ జనరల్ డాక్టర్ విష్ణు వర్ధన్ రెడ్డి ద్వారా దుబాయ్ పాలక కుటుంబానికి అందించనున్నట్లు వెల్లడించారు.సంఘం కార్యవర్గ సభ్యుల భాగస్వామ్యంఈ కార్యక్రమంలో సంఘం కార్యవర్గ సభ్యులు పీచర కిరణ్ కుమార్, చీటీ జగదీశ్ రావు, రాణి కోట్ల, అలిగేటి శ్రీనివాస్, గుండవేని శేఖర్, తిరుమల రావు బీరెల్లి, రాధారపు సత్యం, మామిడి శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్ రావు, సాయి చందర్, సురేష్ రెడ్డి, రఘు అలిగేటి, వినోద్ ఆచార్యులు, ఎస్.పీ. కస్తూరి, సంతోష్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, సారిక, మమత, సరోజ, రణీశ, మోనిక, రాజేష్, కార్తీక్ రెడ్డి, రమణ, మధు కుమార్, రణధీర్, రవిచంద్ర కొక్కొండ తదితరులు పాల్గొన్నారు.విదేశీ గడ్డపై తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షి స్తూ, ప్రవాస తెలంగాణీయుల మధ్య ఐక్యత, ఆత్మీయత, సేవాభావాన్ని చాటిచెప్పిన ఈ వేడుకలు ఘనంగా ముగిశాయి.

ప్రెస్ క్లబ్ యూనియన్ సభ్యుడికి ఆర్థిక సహాయం

మెట్ పల్లి టౌన్, ప్రభాత వార్త:

మెట్‌పల్లి ఐజేయు యూనియన్ ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ఉపాధ్యక్షుడు జంగం విజయ్ అనారోగ్యం తో నిజామాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఐజేయు యూనియన్ మెట్ పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు సోమవారం నిజామాబాద్ ఆసుపత్రికి వెళ్లి విజయ్ ఆరోగ్య పరిస్థితి పై వైద్యులతో మాట్లాడి తెలుసుకొని ఆయన కుటుంబ సభ్యులకు 20 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐజేయు యూనియన్ మెట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు భూరం సంజీవ్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్,



గౌరవ సలహాదారు దాసం కిషన్, ఉపాధ్యక్షుడు మహ్మద్ అఫ్రోజ్, మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్ లు పాల్గొన్నారు.

చిట్టీ నిర్వాహకుడి ఇంటికి తాళం బాధితులు

మల్లాపూర్ ప్రభాతవార్త

:తాము కష్టపడి రూపాయి రూపాయి పోగేసి చిట్టిలు కడితే తిరిగి తమ డబ్బు చెల్లించకుండా ఇబ్బందులు పెడుతున్నాడని మొగిలిపేట గ్రామానికి చెందిన బాధితులు ఆందోళన చెందుతూ అదే గ్రామానికి చెందిన ఆకుల గంగాధర్ అనే చిట్టి నిర్వాహకుడి ఇంటికి తాళం వేయడం చర్చనీయాంశమైంది. చిట్టి నిర్వహించే గంగాధర్ తమ డబ్బులు ఇవ్వకుండా డొంక తిరిగే సమాధానాలు చెబుతూ తప్పించుకుంటున్నాడని, ఈ విషయం గ్రామపంచాయతీలో సైతం పిలిపించి నిలదీసినప్పటికీ డబ్బులు ఇస్తానంటూ మాట మారుస్తున్నాడని, కచ్చితంగా అడిగితే దుర్భాషలాడడంతోనే ఇంటికి తాళం వేసినట్లు బాధితులు తెలిపారు. కాగా ఈ పంచాయతీ కాస్త పోలీసులకు చేరడంతో కానిస్టేబుల్ ఆక్కడికి చేరుకొని బాధితులతో నిర్వాహకుడుతో మాట్లాడినప్పటికీ విషయం పెద్దది కావడంతో పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేసి మాట్లాడుకోవాలని వెళ్లిపోయారు. చిట్టి నిర్వాహకుడు గంగాధర్ గతంలో సైతం వడ్డీ వ్యాపారం చిట్టి నిర్వహణ



విషయంలో పోలీసులు దాడులు చేసి హెచ్చరించిన సందర్భాలు కూడా ఉన్నాయి. అమాయక ప్రజలను ఆసరాగా చేసుకుని చిట్టి నిర్వహిస్తూ ప్రజలకు టోకర కొడుతున్న ఇలాంటి నిర్వాహకులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటే తప్ప అమాయకపు జనాలు మోసపోతూనే ఉంటారని ప్రజల విజ్ఞప్తి చేస్తున్నారు.

మెట్‌పల్లి వార్త



శ్రీ దుర్గాదేవి అమ్మవారికి విశేష పూజలు

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త

:మెట్‌పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ దుర్గాదేవి అమ్మవారికి సోమవారం విశేష పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థాపిత దేవతా ఆరాధన, దధ్యభిషేకం, నాగవల్లీ దళార్చన (తమలపాకులతో), కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ దుర్గాదేవి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, సర్వేజనా సుఖినోభవంతు అని నిర్వాహకులు ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు మైలారపు రాంబాబు, చాడ సురేష్, కోట కిరణ్ తదితరులు పాల్గొన్నారు



శబరిమల పాదయాత్ర బృందానికి ఘన సన్మానం

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:

మెట్‌పల్లి నుంచి శబరిమల వరకు పాదయాత్రగా వెళ్తున్న రాజేందర్ గురుస్వామి బృందానికి సోమవారం పట్టణంలోని అయ్యప్ప దేవాలయంలో మెట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ ఆధ్వర్యంలో స్వాములను సన్మానించి, వారి పాదయాత్ర విజయవంతంగా సాగాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో నర్సగౌడ్, అవుట్ల లక్ష్మణ్, కూన సాయితేజతో పాటు పలువురు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.



ప్రజావాణికి ఒకే ఒక్క దరఖాస్తు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వం ప్రజల సమస్యలను స్థానిక స్థాయిలోనే త్వరితగతిన పరిష్కరించేందుకు చేపట్టిన మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకునే వారే కరువయ్యారు. ఈ రోజు ఇబ్రహీంపట్నం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు నిర్వహించబడిన ప్రజావాణిలో

ఇందిరమ్మ కాలనీలో అనుమతి లేకుండా చెట్ల నరికివేత.

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..



తంగళ్లపల్లి మండలంలోని ఇందిరమ్మ కాలనీ గ్రామపంచాయతీ పరిధిలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న విలువైన చెట్లను అనుమతి లేకుండా నరికి అక్రమంగా తరలిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.తెలంగాణ ప్రభుత్వం లక్షలాది మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుతుంటే, ఉన్న చెట్లను నరికివేయడం దారుణమని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వాల్టా చట్టం,తెలంగాణ చెట్ల సంరక్షణ చట్టం ప్రకారం ప్రభుత్వ స్థలంలో చెట్టు నరకాలన్నా ఫారెస్ట్ రేంజ్ అధికారి అనుమతి తప్పనిసరి.అనుమతి వస్తే గ్రామపంచాయతీ తీర్మానం చేసి,బహిరంగ వేలం వేసి,ట్రాన్సిట్ పర్మిట్ తోనే కలపను తరలించాలి.కానీ ఇక్కడ ఎలాంటి తీర్మానం,వేలం లేకుండా నరికిన కలపను ప్రైవేట్ వాహనంలో తరలిస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ అక్రమ తరలింపు వెనుక గ్రామపంచాయతీ పాత్ర పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని,విక్రయించిన కలప డబ్బు పంచాయతీ ఖాతాలో జమ అయిందా లేదా అనేది విచారణలో తేలాల్సి ఉందని కాలనీ వాసులు అంటున్నారు. ఈ విషయంపై ఫారెస్ట్ రేంజ్ అధికారులు,ఎంపీడీవో,డీఎల్పీవోలు స్పందించి విచారణ జరపాలని,నిబంధనలకు విరుద్ధంగా చెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై స్థానిక పంచాయతీ కార్యదర్శి ని వివరణ కోరగా చెట్ల కొమ్మలు నరకడానికి అనుమతి ఉంది కానీ చెట్ల మొదలు వరకు నరికే అనుమతి లేదని తెలిపారు.

బాధిత కుటుంబానికి గల్ఫ్ అసోసియేషన్ అండ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని సిరికొండ గ్రామానికి చెందిన బైండ్ల బాలయ్య అనారోగ్యంతో గత కొద్ది రోజుల క్రితం మృతి చెందగా కుటుంబానికి సిరికొండ గల్ఫ్ అసోసియేషన్ సభ్యులు సోమవారం అండగా నిలిచారు.కుటుంబ పెద్దను కోల్పోయి దుఃఖంలో ఉన్న బాధిత కుటుంబాన్ని పరామర్శించి,50 కిలోల బియ్యాన్ని అందజేశారు.కష్టకాలంలో బాధిత కుటుంబానికి తమ వంతు సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం,బాధిత కుటుంబాలకు సహాయ సహకారాలు అందించడం సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిరికొండ గల్ఫ్ అసోసియేషన్ సభ్యులు పాల్గొని బాధిత కుటుంబానికి తమ సానుభూతిని తెలియజేశారు.

ఆరుతడి పంటలు వేయాలి సిఎం ఆదేశం

ముస్తాబాద్ ప్రభాత వార్త:



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎల్నినో ప్రభావం వలన ఏర్పడే కరువు తీవ్రతను దృష్టిలో ఉంచుకొని జిల్లాల వారీగా ఆయా మండలాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి వీడియో కాన్ఫరెన్స్ లో రైతులకు వరి వేయకుండా ఆరుతడి పంటలను వేయాలని సూచించారు.ఎంపిడిఓ లచ్చాలు ఆధ్వర్యములో నిర్వహించిన రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ లో ఆయా గ్రామాల నుంచి విచ్చేసిన రైతులకు వచ్చే సీజన్ లో రైతులు అధిక కరువు తీవ్రత ఎదుర్కునే అవకాశం ఉందని,భూగర్భ జలాలు అడుగంటి పోయే అవకాశం ఉందని,వరి వేయకుండా,ఆరుతడి పంటలను వేయాలని మండల రైతులకు వీడియో కాన్ఫరెన్స్ లో సూచించారు.ఈ కార్యక్రమములో మండల ఎంపిడిఓ లచ్చాలు, మారెడి వెంకట్ రెడ్డి,ఆయా గ్రామాల రైతులు,అధికారులు, మహీళలు పాల్గొన్నారు.

సారంపల్లిలో ఎంపీ నిధులతో మంజూరైన బోరు ప్రారంభం.

.తంగళ్ళపల్లి ప్రభాతవార్త.



.తంగళ్లపల్లి మండలంలోని సారంపల్లి గ్రామంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ తన ఎంపీ నిధుల ద్వారా మంజూరు చేసిన బోరును సోమవారం బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి,సర్పంచ్ లావణ్య లు ప్రారంభించారు.గ్రామంలో తాగునీటి సమస్యపై బీజేపీ సీనియర్ నాయకులు,ఉపసర్పంచ్ సిరిసిల్ల వంశీ దృష్టికి రాగా ఆయన బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ద్వారా ఎంపీ దృష్టికి తీసుకెళ్లడంతో బోరు మంజూరైంది.ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి,సర్పంచ్ గుగ్గిళ్ల లావణ్య నరసయ్యతో కలిసి కొబ్బరికాయ కొట్టి బోరును ప్రారంభించారు.ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ రాజకీయాలు ఎన్నికల వరకేనని, ఆ తర్వాత పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెన్నమనేని శ్రీధర్ రావు, జిల్లా కోశాధికారి ఆసాని రామలింగారెడ్డి, అంకిరెడ్డిపల్లి సర్పంచ్ రాగుల రాజిరెడ్డి, జూకంటి అఖిల్, కోలా ఆంజనేయులు, కోలా ఆదిత్య, వంతడుపుల సుధాకర్, వార్డు సభ్యులు రాధా వినయ్, రమేష్, సంషీర్,వినోద తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మట్టి తవ్వకాలపై ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు

..తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.తంగళ్లపల్లి మండలంలో అక్రమ మట్టి తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయని ఆరోపిస్తూ కెసిఆర్ నగర్,ఇందిరమ్మ కాలనీకి చెందిన స్థానికులు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ కు,అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ అండ్ జియాలజీకి ఫిర్యాదు చేశారు.ఇందిరమ్మ కాలనీ పరిధిలోని సర్వే నెంబర్ లు 377,449 లో నిబంధనలకు విరుద్ధంగా మట్టిని తరలిస్తున్నారని తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్లు,టిప్పర్లు, జెసిబి లతో మట్టిని తవ్వి అమ్ముకుంటున్నారని ఆరోపించారు.ఈ అక్రమ తవ్వకాల వల్ల పేదల ఇళ్లకు,ప్రభుత్వ స్థలాలకు నష్టం వాటిల్లుతుందని,భూగర్భ జలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే స్పందించి సర్వే నెం. 377, 449 లలో జరుగుతున్న అక్రమ తవ్వకాలను అడ్డుకోవాలని, అనుమతి లేకుండా తవ్వకాలు జరిపిన వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.తమ ఫిర్యాదు పై విచారణ జరిపి న్యాయం చేయాలని కాలనీ వాసులు అధికారులను కోరారు..

ఓటు హక్కును కాపాడాలి సిఇసి జ్ఞానేశ్వర్ రాజీనామా చేయాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:

ఓటు హక్కును కాపాడాలి సిఇసి జ్ఞానేశ్వర్ రాజీనామా చేయాలని సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తా గాంధీ చౌక్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణంలోని విశ్వనాథ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దేశంలోని ప్రతి పౌరుడికి కులం, మతం, ప్రాంతం, వర్గం అనే తేడా లేకుండా ఓటు హక్కును కల్పించారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో సామాన్యుడికి లభించిన ఈ విలువైన హక్కును కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అయితే, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తన రాజకీయ ప్రయోజనాల కోసం ఓటర్ల హక్కులను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తోందని వారు ఆరోపించారు.ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు విజ్ఞాపన పత్రం అందజేశారు . రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను పరిరక్షించాలని, యువత కూడా దేశ భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తం చేస్తూ, తమ భవిష్యత్తును తామే నిర్మించుకోవాలనే సంకల్పంతో ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఓటు హక్కును కాపాడుకోవడం కేవలం రాజకీయ పార్టీల బాధ్యత మాత్రమే కాదని, అది దేశంలోని ప్రతి పౌరుడి బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, మ్యాన ప్రసాద్, జలగం ప్రవీణ్, వైద్య శివప్రసాద్, ఎల్లె లక్ష్మీనారాయణ, కౌన్సిలర్ బొద్దుల శ్రీనివాస్, కూరపాటి శ్రీశైలం, నాయకులు వెంగళ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త

బతుకమ్మ వేడుకలకు విద్యుత్ వెలుగులు

ఇల్లంతకుంట, ప్రభాతవామ్తండలంలోని



ంపాక గ్రామ అభివృద్ధికి సర్పంచ్ కాత మల్లేశం ప్రత్యేక చొరవ చూపుతున్నారు.గ్రామంలోని పెద్ద చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా అభివృద్ధి చేసే పనుల్లో భాగంగా,బతుకమ్మ పండుగ వేడుకలకు విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు 18 విద్యుత్ స్తంభాలను సోమవారం ఏర్పాటు చేశారు.రేపాక పెద్ద చెరువు వద్ద బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన సదుపాయాల కల్పనపై గ్రామపంచాయతీ దృష్టి సారించింది.ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సహకారం,సర్పంచ్ కాత మల్లేశం చొరవతో విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేపట్టారు.గ్రామంలో పండుగలు,ఉత్సవాల నిర్వహణకు అనువైన వాతావరణం కల్పించాలనే ఉద్దేశముతో పనులు చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొదాని మహేష్,పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్,వార్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి,కూన తిరుపతి పాల్గొన్నారు. చీ

బీజేపీ ధార్మిక సెల్ జిల్లా నూతన కార్యవర్గం ఎంపిక



సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లాలో సనాతన ధర్మ పరిరక్షణ, పురాతన ఆలయాల ఆస్తుల రక్షణే ధ్యేయంగా పనిచేయాలని బీజేపీ రాష్ట్ర ధార్మిక సెల్ కన్వీనర్ సూర్య ప్రకాష్, జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ డాక్టర్ సత్యనారాయణ అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జిల్లాలోని 13 మండలాలు, 2 మున్సిపాలిటీలకు నూతన అధ్యక్షులు, కోకన్వీనర్లను నియమించి, వారికి నియామక పత్రాలు అందజేశారు. అత్యధిక ధార్మిక కార్యక్రమాలు చేపట్టిన వేములవాడ అర్బన్ మండల నాయకులను నేతలు సన్మానించారు. పార్టీ శ్రేణులు ప్రజల్లో ధార్మిక భావజాలాన్ని పెంపొందించేందుకు విస్తృతంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు నవీన్ కుమార్, భోగ రవికుమార్, పొన్నాల తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఖరీఫ్ కొనుగోళ్లకు ఏర్పాటు చేయాలి

అగ్రవాల్‌సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు పగడ్బందీగా చేయాలని ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఖరీఫ్ కొనుగోళ్లు, సీఎంఆర్ డెలివరీ పై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఖరీఫ్ సీజన్లో ఐకేపీ 123, పీఏసీ ఎస్ 122, మెప్మా ఆధ్వర్యంలో 6 మొత్తం 251 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. 2025 2026 ఖరీఫ్, యాసంగి సీజన్ సీఎంఆర్ డెలివరీ పై దృష్టి సారించాలని సూచించారు. పౌర సరఫరాల శాఖ అధికారులు నిత్యం దీనిపై ప్రత్యేక దృష్టి సారించి.. డెలివరీలో వేగం పెంచాలని ఆదేశించారు. ఈమేరకు ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అష్టల్ బేగం, సహకార శాఖ అధికారి రామకృష్ణ, పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, మేనేజర్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

అటవీ అధికారుల నిరంతర నిఘా, అంకితభావం..

ప్రాణాపాయం నుండి కొండగొర్రెను కాపాడిన వైనం..

బీర్ పూర్ ప్రభాత వార్త. జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం లోని అడవులు, వన్యప్రాణుల రక్షణ విషయంలో అటవీ శాఖ అధికారులు చూపుతున్న నిరంతర నిఘా, అంకితభావం ఎంతో మందికి ఆదర్శప్రాయం. క్షణాల వ్యవధిలో స్పందించి ఒక మూగజీవానికి పునర్జన్మ ఇవ్వడంలో వారు చూపిన ప్రతిభ మరియు సమన్వయం అభినందనీయం. గ్రామస్థుల సహకారంతో వన్యప్రాణుల సంరక్షణకు అటవీ శాఖ అధికారులు ఎల్లప్పుడూ ముందుంటారని ఈ ఘటన మరోసారి నిరూపించింది. వివరాల లోకి వెళితే బీర్ పూర్ గ్రామానికి చెందిన రాజన్న అనే రైతు వ్యవసాయ బావి వద్దకు వెళ్లిన సమయంలో తీవ్ర దాహార్తితో అలసిపోయిన ఒక కొండ గొర్రెను గమనించారు. ఆ క్షణంలో ఆయన చూపిన మానవత్వం, అటవీ శాఖ అధికారులపై ఉన్న నమ్మకంతో వెంటనే గ్రామ సర్పంచ్ హరీష్ కి సమాచారం అందించారు. సర్పంచ్ వెంటనే స్పందించి అటవీ శాఖ అధికారులను అప్రమత్తం చేయడంతో ఈ రెస్క్యూ ఆపరేషన్ విజయవంతమైంది. సమాచారం అందుకున్న వెంటనే అటవీశాఖ అధికారులు రంగంలోకి దిగారు. ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ చంద్రారెడ్డి, ప్రకాష్ రాథోడ్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఆనంద్ రావు, నవీన్ రవీందర్, జూనియర్ అసిస్టెంట్ గోపీనాథ్ రెడ్డి మరియు బేస్ క్యాంప్ సిబ్బంది నరసయ్య, నాగరాజ్ తదితరులు ఘటనా



స్థలానికి చేరుకున్నారు.అటవీ అధికారులు ఎంతో చురుగ్గా వ్యవహరించి, ప్రమాదంలో ఉన్న కొండ గొర్రెను సురక్షితంగా స్వాధీనం చేసుకున్నారు. వెంటనే దానిని ధర్మపురి వెటర్నరీ డాక్టర్ వేణుగోపాల్ గారి వద్దకు తరలించి మెరుగైన వైద్యం అందించారు. డాక్టర్ వేణుగోపాల్ నిపుణులైన పద్ధతిలో చికిత్స అందించడంతో ఆ మూగజీవం త్వరగానే కోలుకుంది.కొండ గొర్రె పూర్తిగా ఆరోగ్యంగా ఉందని నిర్ధారించుకున్న తరువాత, ఉన్నత అధికారులు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనాథ్ ఆదేశాల మేరకు దానిని కరీంనగర్‌లోని డియర్ పార్కుకు సురక్షితంగా తరలించి అప్పగించినట్టు తెలియజేశారు. అత్యవసర సమయంలో స్పందించి కొండ గొర్రె ను సురక్షితంగా రక్షించడంలో కృషి చేసినటువంటి బీర్ పూర్ మండల అటవీశాఖ అధికారులను ధర్మపురి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనాథ్ మరియు ప్రజలు ప్రజా ప్రతినిధులు అభినందించారు.

అంతర్గాంలో ప్రభుత్వ భూమి కబ్జా

ప్రజావాణిలో కలెక్టర్‌కు గ్రామస్తుల ఫిర్యాదు



జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ అంతర్గాం గ్రామ శివారులోని ప్రభుత్వ రెవెన్యూ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని,వాటిని వెంటనే స్వాధీనం చేసుకొని రక్షించాలని కోరుతూ ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.గ్రామస్తుల కథనం ప్రకారం, అంతర్గాం శివారులోని సర్వే నంబర్ 523లో 27 గుంటలు,సర్వే నంబర్ 522లో దాదాపు 10 గుంటల ప్రభుత్వ భూమిని జగిత్యాలకు చెందిన కొండ లక్ష్మణ్ అనే వ్యక్తి ఆక్రమించి అక్రమంగా గోదాం నిర్మాణం చేపడుతున్నారు.ఈ విషయమై గతంలో మే 13న స్థానిక తహశీల్దార్‌కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేయగా,రెవెన్యూ సర్వేయర్ వచ్చి క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. సెప్టెంబర్ 24న నిర్వహించిన సర్వేలో సదరు స్థలం ప్రభుత్వ భూమిగానూ,అక్కడ అక్రమ ఆక్రమణ జరిగినట్లుగానూ అధికారులు అధికారికంగా నిర్ధారించారు.అయినప్పటికీ నిర్మాణాలు ఆగకపోగా,ప్రస్తుతం మరింత వేగంగా పనులు కొనసాగిస్తున్నారని నిరసన వ్యక్తం చేశారు.సర్వే నంబర్ 524 పట్టా భూమితో పాటు ప్రభుత్వ భూమిలో జరుగుతున్న ఈ నిర్మాణాలకు గ్రామపంచాయతీ నుంచి ఎలాంటి అనుమతులు కూడా తీసుకోలేదని స్పష్టం చేశారు.ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్న వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని,వెంటనే నిర్మాణాలను నిలిపివేసి, భూమికి స్పష్టమైన హద్దులు ఏర్పాటు చేసి కాపాడాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నక్కల రవీందర్ రెడ్డి,బోనగిరి నారాయణ, అదరవేణి రాజయ్య, కొట్టాల మల్లారెడ్డి,ఎల్లాల రాజిరెడ్డి,పడిగల స్వామి రెడ్డి,దండుగుల గంగారం,మరవేని మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులను తొలగించి యువతను రక్షించాలి

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా వ్యాప్తంగా గ్రామాలలో అక్రమంగా నిర్వహిస్తున్న మద్యం బెల్ట్ షాపులను వెంటనే తొలగించి,గ్రామీణ ప్రాంత యువతను రక్షించాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు కాయితి శంకర్ డిమాండ్ చేశారు.ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా ఉండటం వల్ల యువత మద్యానికి బానిసలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల కుటుంబాల్లో తీవ్ర కలహాలు రేగడంతో పాటు రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతున్నాయని తెలిపారు.మద్యం అలవాటు వల్ల యువకులు తీవ్ర అనారోగ్యాల బారిన పడి ప్రాణాలు కోల్పోతుండటంతో పేద,మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక పరిస్థితి పూర్తిగా క్షీణిస్తోందని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోని యువతను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందన్నారు.అలాగే విజయదశమి పండుగ సందర్భంగా నిర్వహించే నరకాసుర వధ దహన కార్యక్రమాన్ని చట్టబద్ధంగా,సురక్షితంగా నిర్వహించాలని కలెక్టర్‌ను కోరారు.ఉత్సవాల సమయంలో అధికారులు సరైన భద్రతా చర్యలు తీసుకోకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు.అక్కడ ఉపయోగించే ప్రమాదకర మైన బాంబుల వల్ల వేడుకలకు వచ్చే మహిళలు, గర్భిణులు, చిన్నపిల్లలు, వృద్ధులకు అగ్నిప్రమాద ముప్పు పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.కాబట్టి సంబంధిత అధికారులను ఆదేశించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు రక్షణ ఏర్పాట్లు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలి

జిల్లా అధికారుల పిలుపు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ అంతర్గాం గ్రామంలో శాసనసభ్యులు డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ వ్యవసాయ క్షేతంలో 12 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ తోట సాగుకు సంబంధించి మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.లోహియా ఎడిబుల్ ఆయిల్స్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ అవగాహన సదస్సు లో ఆయిల్ పామ్ పంట సాగు యాజమాన్యం,ఎల్ నినో వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన అధికారిణి కట్టా లత మాట్లాడుతూ,జగిత్యాల జిల్లాలో ఇప్పటివరకు 5,447 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు విస్తరించినట్లు తెలిపారు.ప్రభుత్వం ఈ సాగును ప్రోత్సహించేందుకు నాలుగేళ్ల పంట నిర్వహణ నిమిత్తం 16,800 రూపాయల ఆర్థిక సాయంతో పాటు బిందు సేద్య పరికరాలపై 70 నుండి 90 శాతం వరకు సబ్సిడీ అందిస్తోందని స్పష్టం చేశారు.ఒక్కసారి నాటుకుంటే ఏకధాటిగా 30 సంవత్సరాల పాటు నిలకడైన ఆదాయాన్ని ఇచ్చే ఆయిల్ పామ్ సాగు వైపు రైతులు మొగ్గు చూపాలని ఆమె కోరారు.ఎల్ నినో ప్రభావం తట్టుకునేందుకు మైక్రో జెట్స్ వాడకంతో పాటు ఆచ్ఛాదన పద్ధతులను పాటించి నేలలో తేమ శాతాన్ని కాపాడుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్ మాట్లాడుతూ,రైతులు సంప్రదాయ పంటలకు ప్రత్యామ్నాయంగా అధిక లాభాలనిచ్చే ఆయిల్ పామ్ సాగు చేవట్టడం శ్రేయస్కరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి రాధిక,లోహియా ఎడిబుల్ ఆయిల్స్ జనరల్ మేనేజర్ మురళి, ఏఎంసీ చైర్మన్లు గడ్డం నారాయణ రెడ్డి,రవీందర్ రావు, గ్రామ సర్పంచ్ నోముల రమ్యశేఖర్ రెడ్డి,మాజీ రైతుబంధు మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డిలతో పాటు ఉద్యాన,వ్యవసాయ శాఖ అధికారులు,ఆయిల్ పామ్ క్షేత్ర సిబ్బంది,స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

ఆలయాల్లో చోరీ కేసు

: నిందితుడికి 17 నెలల జైలు శిక్ష విధించిన జగిత్యాల కోర్టు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త జగిత్యాల పట్టణంలోని పలు దేవాలయాల్లో చోరీలకు పాల్పడిన నిందితుడికి స్థానిక న్యాయస్థానం 17 నెలల 15 రోజుల జైలు శిక్ష విధించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రసిద్ధ నల్ల పోచమ్మ ఆలయంతో పాటు దాస ఆంజనేయ స్వామి దేవాలయం తాళాలు పగలగొట్టి గుర్తుతెలియని వ్యక్తులు బంగారు,వెండి ఆభరణాలను అపహరించారు.ఈ ఘటనలపై అందిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై మన్మథ రావు తమ సిబ్బందితో కలిసి విచారణ చేపట్టారు. దర్యాప్తులో భాగంగా ఉబోధి శేఖర్ అనే యువకుడే ఈ దొంగతనాలకు పాల్పడినట్లు గుర్తించి అతడిని అరెస్ట్ చేశారు. అనంతరం నిందితుడిని జగిత్యాల ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టులో హాజరుపరచగా,శేఖర్ తాను నేరం చేసినట్లు న్యాయమూర్తి ఎదుట అంగీకరించాడు.ఈ కేసును క్షుణ్ణంగా విచారించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్న పద్మావతి నేరం రుజువు కావడంతో నిందితుడు ఉబోధి శేఖర్‌కు 17 నెలల 15 రోజుల సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు.

ఎల్‌నినో ముప్పు-వరి తగ్గించి ప్రత్యామ్నాయ పంటలు వేయండి



జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: ఎల్‌నినో ప్రభావం కారణంగా రాబోయే యాసంగి సీజన్‌లో వర్షపాతం తగ్గి,భూగర్భ జలమట్టాలు పడిపోయే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించింది.నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని,అధిక నీరు అవసరమయ్యే వరి సాగును తగ్గించి తక్కువ నీటితో పండే పప్పుధాన్యాలు,నూనెగింజలు, కూరగాయలు తదితర ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని పిలుపునిచ్చింది. ఈ మేరకు నిర్వహించిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, వ్యవసాయ శాఖ మంత్రి,వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు ఎల్‌నినో ప్రభావం,నీటి సంరక్షణ,యాసంగి పంటల ప్రణాళికపై దిశానిర్దేశం చేశారు.నీటి లభ్యత, భూగర్భ జలమట్టాలు,స్థానిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని రైతులు పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల మండలం అంబారిపేట రైతు వేదికలో నిర్వహించిన రైతు నేస్తం కార్య క్రమంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తో పాటు జిల్లా వ్యవసాయ అధికారి,జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, డిపిడి-ఏటీఎంఏ, ఏడిఏ, ఉద్యానవన అధికారి, మండల వ్యవసాయ అధికారి, సర్పంచులు,ఉప సర్పంచులు, వ్యవసాయ విస్తరణ అధికారులు,రైతులు హాజరయ్యారు.ఈ సందర్భంగా రైతులకు ఎల్‌నినో ప్రభావం, యాసంగి పంటల ప్రణాళిక,ప్రత్యామ్నాయ పంటల సాగు,నీటి పొదుపు పద్ధతులపై అవగాహన కల్పించారు.రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకుని,నీటి వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారి కోరారు.

గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

రైతుల సంక్షేమం, రహదారుల నిర్మాణమే లక్ష్యం: ఎమ్మెల్యే గంగుల కమలాకర్.

కరీంనగర్ రూరల్ ప్రభాత వార్త :

గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ రూరల్ మండలం చమనపల్లి గ్రామంలో మహిళా సంఘం భవనాలను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. గ్రామంలో రహదారుల నిర్మాణం, చెరువులకు నీటి సరఫరా, రైతుల సంక్షేమం, మోలిక వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.గ్రామంలో రహదారుల సమస్యలను పరిష్కరించేందుకు దశలవారీగా పనులు చేపట్టినట్లు గంగుల కమలాకర్ తెలిపారు. తొలుత ఇరుకుల్ల రహదారి నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, ఆ తర్వాత ఎదురుగట్టు రహదారి, ఎల్లమ్మ రహదారి, ఫకీర్ పేట రహదారుల నిర్మాణానికి చర్యలు తీసుకున్నామని వివరించారు. ఎదురుగట్టు రహదారితోపాటు పెద్ద వంతెన నిర్మాణానికి కూడా నిధులు మంజూరు చేయించామని చెప్పారు. అయితే కొన్ని పనులు నిధుల విడుదల, కాంట్రాక్టర్ల సమస్యల కారణంగా ఆలస్యమవుతున్నాయని పేర్కొన్నారు.చామనపల్లి గ్రామంలో రహదారుల అభివృద్ధికి ఇప్పటికే రూ.కోటి 20 లక్షలు మంజూరు చేయించినట్లు తెలిపారు. సంబంధిత కాంట్రాక్టర్ పనులు చేపట్టడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సమస్యను పరిష్కరించి, పనులు త్వరగా పూర్తయ్యేలా కృషి చేస్తానన్నారు. గ్రామంలో రహదారుల నిర్మాణం పూర్తిచేసి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు.రైతులకు అండగా ఉంటారైతులు సాగునీటి ఇబ్బందులు ఎదుర్కోకుండా రాజసముద్రం చెరువుకు నీటిని తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టినట్లు గంగుల కమలాకర్ తెలిపారు. చెరువు ఎండిపోతుందనే ఆందోళనతో రైతులు పంటలు సాగు చేయలేని పరిస్థితి ఏర్పడిందని, ఈ సమస్యను అధిగమించేందుకు సుమారు కిలోమీటరు పొడవున నీటి సరఫరా కోసం తూము ఏర్పాటు చేయించామని వివరించారు. దీంతో చెరువులోకి నీరు చేరి రైతులకు కొంత ఊరట కలిగిందన్నారు.రైతులు సమృద్ధిగా పంటలు పండించుకోవాలని, గ్రామంలోని చెరువులు నిండుగా ఉండాలని, వ్యవసాయానికి అవసరమైన విద్యుత్తు సరఫరా మెరుగుపడాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం ఎండ తీవ్రతతో ప్రజలు, రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ, ప్రతికూల పరిస్థితులను



ధైర్యంగా అధిగమించాలని సూచించారు.ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటాగ్రామ సర్పంచి ఏ పార్టీకి చెందిన వారైనా ప్రజల కోసం పనిచేయడమే ముఖ్యమని గంగుల కమలాకర్ అన్నారు. ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వాల నుంచి నిధులు సాధించి గ్రామాభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు.చామనపల్లి గ్రామంలో మహిళా సంఘాలు మరింత బలోపేతం కావాలని, మహిళలు ఐకమత్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. మహిళా సంఘాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. గ్రామంలో రహదారులు, సాగునీటి వసతులు మెరుగుపడటంతోపాటు ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా తన వంతు కృషి చేస్తానని గంగుల కమలాకర్ హామీ ఇచ్చారు. సంఘం భవనంలోకి ఫర్నిచర్ కావాలని మహిళలు ఎమ్మెల్యేని కోరగా అప్పటికప్పుడు వారికి మూడు సంఘ భవనాలకు సంబంధించిన ఒక్కో సంఘ భవనానికి 30 చొప్పున కుర్చీలతో పాటు బీరువా ఫ్యాన్లు టేబుల్లను తక్షణమే అందిస్తానని వారికి మాటిచ్చారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తో పాటు కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, కరీంనగర్ ఫ్యాక్స్ చైర్మన్ పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, స్థానిక సర్పంచి బోగొండ ఐలయ్య, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, మాజీ ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, నాయకులు సుంకిశాల సంపత్ రావు, మేరుగు సాయి కృష్ణ యాదవ్, కూర శ్యాంసుందర్ రెడ్డి, రంగారెడ్డి, వడ్లకొండ పరశురాములు, ఆయా గ్రామాల సర్పంచులు ఉపసర్పంచులు

కరీంనగర్ వార్త

కరీంనగర్ పోలీస్ కమిషనర్‌ను కలిసిన ఉద్యోగుల జేఏసీ నాయకులు



కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :

కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంను ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పోలీస్ వెరిఫికేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి వారికి న్యాయం చేయాలని కోరుతూ పోలీస్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు.వినతిపై వెంటనే స్పందించిన పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పోలీస్ వెరిఫికేషన్‌ను ప్రాధాన్యత ప్రాతిపదికన త్వరితగతిన పూర్తి చేసి పంపించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉద్యోగుల సమస్యపై తక్షణమే స్పందించి సానుకూలంగా ఆదేశాలు జారీ చేయడం పట్ల ఎంప్లాయీస్ జేఏసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగెం లక్ష్మణరావు, రాష్ట్ర నాయకులు సర్దార్ హర్విందర్ సింగ్, గూడ ప్రభాకర్ రెడ్డి, లవకుమార్, జీవన్ రెడ్డి, అజయ్, ఆనంద్, రాకేష్, ప్రభాకర్ తదితర ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

రైతుల గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ నేతలకు లేదు

ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడిన పరిస్థితులను రాజకీయం చేయడం సరికాదు రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది చామనపల్లిలో కాంగ్రెస్ నాయకుల విమర్శలు

కరీంనగర్ రూరల్, అక్టోబర్ 12 (ప్రభాతవార్త)

:రైతుల సంక్షేమం గురించి మాట్లాడే నైతిక అర్హత బీఆర్ఎస్ నాయకులకు లేదని కాంగ్రెస్ నేతలు విమర్శించారు. దేశవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడుతున్న నేపథ్యంలో రైతుల సమస్యలను రాజకీయం చేయడం సరికాదన్నారు. రైతుల సంక్షేమం, పంటల రక్షణే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు.కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, కరీంనగర్ రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కామ్‌రెడ్డి రామ్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి అనంతుల రమేష్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు మంగళవారం కరీంనగర్ రూరల్ మండలం చామనపల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.బీఆర్ఎస్ పాలనలో రైతులకు అన్యాయంబీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. కరీంనగర్ రూరల్ మండలంలో గతంలో వడగళ్ల వానతో పంటలు దెబ్బతిన్న సమయంలో ఎకరాకు రూ.10 వేల పరిహారం ఇస్తామని ప్రకటించి, చివరకు రైతులకు పరిహారం అందించలేదని విమర్శించారు. రుణమాఫీ విషయంలోనూ రైతులను ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ అమలు చేసిందని తెలిపారు.కరువు పరిస్థితులను రాజకీయం చేయొద్దుఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొంటున్న సమయంలో రైతుల సమస్యలను అడ్డుపెట్టుకుని రాజకీయ లబ్ధి పొందాలని చూడటం సరికాదని కాంగ్రెస్ నేతలు అన్నారు. విద్యుత్ కోతలు, మోటార్లు కాలిపోతున్నాయంటూ రైతుల్లో ఆందోళన కలిగించే వ్యాఖ్యలు చేయడం



తగదని పేర్కొన్నారు. వాస్తవ పరిస్థితులను తెలుసుకుని రైతులకు భరోసా కల్పించాలని సూచించారు.రైతుల పంటల రక్షణకు ఎస్సారెస్పీ నీటి విడుదరైతుల పంటలను కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సారెస్పీ నుంచి నీటిని విడుదల చేసిందని నాయకులు తెలిపారు. సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రైతుల ప్రయోజనాల కోసం చేపడుతున్న కార్యక్రమాలను పరిగణనలోకి తీసుకోకుండా విమర్శలు చేయడం సరికాదని పేర్కొన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి నిర్మాణాత్మక సూచనలు చేయాలని ప్రతిపక్షాలకు హితవు పలికారు.ఉచిత విద్యుత్ కాంగ్రెస్ ఘనరైతులకు ఉచిత విద్యుత్ అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని నాయకులు పేర్కొన్నారు. గతంలో విద్యుత్ సమస్యలతో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తుచేశారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన పలువురు నాయకులు ప్రస్తుతం బీఆర్ఎస్‌లో కొనసాగుతూ రైతుల సమస్యలపై మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. రైతుల పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే వారి సమస్యల పరిష్కారానికి సహకరించాలని సూచించారు.రైతు సంక్షేమమే లక్ష్యంరైతులకు రుణమాఫీతో పాటు పంటల రక్షణ, సాగునీటి సదుపాయాల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని నాయకులు తెలిపారు. రైతులకు అండగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రైతుల సమస్యలను రాజకీయాలకు వాడుకోకుండా వాటి పరిష్కారానికి అన్ని పార్టీలు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచులు తదితరులు

చెరువులో పెరిగిన గుర్రపు డెక్క తొలగించాలని వినతి

కొత్తపల్లి అక్టోబర్ 12 ప్రభాతవార్త

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనమైన కొత్తపల్లి గ్రామ చెరువులో పెరిగినటువంటి గుర్రపు డెక్క తీగలను వెంటనే తొలగించాలని ప్రజావాణిలో మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించినట్లు కొత్తపల్లి పట్టణ 17 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ తెలిపారు . ఈ సందర్భంగా గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ కొత్తపల్లి ఊరు చెరువు నిండా గుర్రపు డెక్క తీగలు విపరీతంగా పెరిగి నీటి నిల్వకు, చేపల పెరుగుదలకు ఆటంకం కల్పిస్తున్నాయని కావున అధికారులు తక్షణమే స్పందించి చెరువు నిండా పేరుకుపోయిన గుర్రపు డెక్క తీయగలరు



తొలగించి చెరువు నాణ్యతను కాపాడాలని డిసిసి అర్బన్ అధికార ప్రతినిధి అమీర్ తో కలిసి ప్రజావాణిలో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించినట్లు చెప్పారు దీనిపై కమీషనర్ స్పందించి వెంటనే రేపటినుండి గుర్రపు డెక్కను తొలగించే పనులు చేపడతామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఎన్నికల్లో ద్వితీయ స్థానం సాధించిన ఇంజనీర్ కోల అన్నారెడ్డి సన్మానం.

కరీంనగర్, ప్రభాతవార్త :



కరీంనగర్ జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కార్యవర్గానికి జరిగిన ఎన్నికల్లో శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి 1,961 ఓట్లు సాధించి, మొత్తం 17 మంది అభ్యర్థుల్లో రెండవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన సాధించిన విజయాన్ని పురస్కరించుకొని, శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో పాఠశాల ప్రబంధకారిణి తరపున ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. చక్రవర్తుల రమణాచారి, ఎలగందుల సత్యనారాయణ,గట్టు శ్రీనివాస్,డా.ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, చింతల కిషన్, బొడ్ల శ్రీనివాస్, కొత్తూరి ముకుంద, రాపర్తి శ్రీనివాస్, తాటి రాజేశ్వర్ రావు, గట్టు రాంప్రసాద్, నడిపెల్లి దీన్ దయాల్ రావు, ఆచార్యులు, మాతాజీలు పాల్గొని ఇంజనీర్ కోల అన్నారెడ్డి కి అభినందనలు తెలియజేశారు.

ఓటు చోరీ' పేరుతో దేశంలో అలజడి సృష్టించే కుట్ర....! పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఫైర్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త

:ఓటు చోరీ (ఓట్ల దొంగతనం) పేరుతో దేశవ్యాప్తంగా గందరగోళం సృష్టించే ప్రయత్నాలను కాంగ్రెస్, ఇతర పార్టీలు వెంటనే విరమించుకోవాలని బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు డిమాండ్ చేశారు. స్థానిక బిజెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయనతో పాటు నాయకులు ఆకుల రాజేందర్, కౌన్సిలర్ శీలం శ్రీనివాస్, గణపతి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశంలో 60 ఏళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం, 1952 నుంచి 2002 వరకు నాలుగైదు సార్లు ఓటరు జాబితా సవరణ ప్రక్రియను చేపట్టిందని గుర్తు చేశారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం చేస్తున్నది కొత్త ప్రక్రియ ఏమీ కాదని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు, ఓటు హక్కు, ఎన్నికల సంఘం (ఈసీ) స్వయం ప్రతిపత్తి అత్యంత కీలకమన్నారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నేతలు ఓటు చోరీ అంటూ నిరాధార ఆరోపణలు చేయడం మానుకోవాలని, ఎన్నికల ప్రక్రియలో అవకతవకలు జరిగితే చట్టపరంగా ఆధారాలతో ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయాలి తప్ప, ప్రజల్లో అపోహలు సృష్టించడం సరికాదన్నారు. ఓటు చోరీకి సంబంధించి ఆధారాలు చూపాలని కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే పలుమార్లు నోటీసులు జారీ చేసినా, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలాంటి ఆధారాలు చూపలేకపోయారని ఎద్దేవా చేశారు. కేవలం ఢిల్లీలో గందరగోళం సృష్టించడానికే ఈ ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. అమెరికా, చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి



దేశాల నుంచి అందుతున్న డబ్బు సంచులతో దేశంలో అలజడి సృష్టించేందుకు కుట్ర పన్నుతున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. నకిలీ ఉద్యమాల ముసుగులో విద్యార్థులు, యువతను రెచ్చగొట్టి వారి ప్రాణాలతో రాజకీయ లబ్ధి పొందాలని రాహుల్ గాంధీ చూస్తున్నారని, దేశ ప్రజలు, యువత ఈ విదేశీ కుట్రలను పసిగట్టాలని పిలుపునిచ్చారు. దేశంలో ఓటు చోరీ గనుక నిజంగా జరిగి ఉంటే.. తెలంగాణ, కర్ణాటక, జార్ఖండ్, కేరళ, తమిళనాడు తదితర రాష్ట్రాల్లో బిజెపి ఎందుకు అధికారంలోకి రాలేదో కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలని రాజు సూటిగా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కైలాసకోటి గణేష్, రాచపల్లి ప్రశాంత్, ఆడువాల శ్రీధర్, కేస స్వరూప, టంగుటూరి రాజ్ కుమార్, బచ్చు శివన్న, ఆకుల తిరుపతి, పోచయ్య, కొండ్లె నగేష్, ఉడుగుల మహేందర్, బద్రి యాదవ్, శ్రీవర్తి ప్రవీణ్, అఖిల్, కొలకాని అరవింద్, పనికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకుతులం బంగారం ఏదీ

దళిత బంధు రెండో విడత అమలు చేయాలి.. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త:

రాష్ట్రంలో అధికారం చేపట్టే ముందు కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి ్మ, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులతో పాటు తులం బంగారం అందిస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు ఆ హామీని వెనక్కి నెట్టేశారని హుజూరాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా చేసే కాళేశ్వరం నీటిని వెంటనే విడుదల చేయాలని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం జమ్మికుంట మండల కేంద్రంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన కల్యాణలక్ష్మి ్మ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి ్మ, షాదీ ముబారక్ పథకాల కింద రూ.1,00,116 ఆర్థిక సాయంతో పాటు తులం బంగారం అందిస్తామని ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని కోరారు.రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం, ప్రస్తుతం కోతలతో ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగునీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. నిలిచిపోయిన దళిత బంధు రెండో విడతను వెంటనే అమలు చేసి అర్హులైన కుటుంబాలకు ఆర్థిక సాయం అందించాలని కోరారు. గర్భిణులు, నవజాత శిశువుల సంక్షేమానికి



ఉపయోగపడే కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ పథకాలను పునఃప్రారంభించాలని ఆకాంక్షి ంచారు. కమలాపూర్‌లోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, సుమారు 90 శాతం పూర్తయిన బస్‌స్టాండ్ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు, పేదలు, దళితుల సంక్షేమంతో పాటు పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనుల పూర్తికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పూల్లూరి స్వప్న సదానందం, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్, జమ్మికుంట తహసిల్దార్ సుధాకర్, రెవెన్యూ ఇన్స్ పెక్టర్ శంకర్, వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, పలువురు కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు.

రైతులు క్రాప్ హాలిడే పాటించాలి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

ఎల్ నినో పరిస్థితుల మూలంగా నీటి లభ్యత లేని కారణంగా వచ్చే పంట కాలంలో ఆరుతడి పంటలు గాని, రైతులు క్రాప్ హాలిడే పాటించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరారు. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా రైతు వేదికల్లో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, బిసి, సంక్షేమ, రోడ్డు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, రాష్ట్ర చీఫ్ సెక్రటరీ సంజయ్ జాజు లు ఎల్ నినో పరిస్థితులలో రాబోయే రోజులలో వ్యవసాయం పై ఎదురయ్యే సవాళ్లను గురించి, వాటి నుండి బయటపడే సూచనలను తెలియజేస్తూ రైతులకు మార్గదర్శనం చేశారు. ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఎల్ నినో పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వర్షపాతం తగినంత స్థాయిలో లేని కారణంగా భూగర్భ జలాలు అడుగంటిన క్రమం,ఎల్ నినో ప్రభావంతో వర్ష పాతం తగ్గుదలే కాకుండా ఉష్ణోగ్రతలు కూడా పెరుగుతున్న క్రమంలో భూగర్భ జలాలు తగ్గుతున్న కారణంగా



రైతులు ఈ వరి క్షేత్రంలో నీటి లభ్యతను బట్టి అధికారుల సూచనల మేరకు పంటల సాగు చేపట్టాలని, లేని పక్షంలో క్రాప్ హాలిడే ని పాటించాలి అని, అనవసరంగా పంట వేసి నీరు అందక రైతులు నష్ట పోకుండా జాగ్రత్త పడాలని అన్నారు. రైతు వేదికలో హుజురాబాద్ ఏడిఏ సునీత, సెరికల్చర్ ఏడిఏ వెంకన్న, ఆర్టికల్చర్ ఆఫీసర్ మధులిక, ఎలక్ట్రిసిటీ ఏఈ శ్రీనివాస్ గౌడ్, ఆత్మ చైర్మన్ సమ్మి రెడ్డి, ఏఈఓ నిఖిల్, సతీష్ రెడ్డి, స్రవంతి, ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

సీతారామచంద్రస్వామి ఆలయ నూతన కమిటీ బాధ్యతల స్వీకరణ

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

స్థానిక శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ కమిటీ నూతన చైర్మన్‌గా బుర్ర ఆగయ్య, కోశాధికారిగా కాసర్ల శ్రీహరి బాధ్యతలు స్వీకరించారు. మాజీ చైర్మన్ క్యాస చక్రధర్, మాజీ కోశాధికారి బూసరపు బాబురావుల నుంచి వీరు అధికారికంగా పదవీ బాధ్యతలు తీసుకున్నారు.ఈ సందర్భంగా నూతన చైర్మన్ ఆగయ్య, కోశాధికారి శ్రీహరి మాట్లాడుతూ... స్వామివారి ఆశీస్సులతో ఆలయ అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు



తమ వంతు కృషి చేస్తామన్నారు. ఆలయ సంప్రదాయాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పట్టణ ప్రముఖులు, భక్తులు పాల్గొని నూతన బాధ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.





మహిళలకు ఇబ్బందులు లేకుండా బతుకమ్మ ఏర్పాట్లు

మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

సద్దుల బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని పరిశీలించారు. వేడుకల్లో పాల్గొనే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. బతుకమ్మ ఆడే ప్రదేశాలతో పాటు నిమజ్జనం చేసే నీటి వనరుల వద్ద పారిశుధ్య పనులు చేపట్టాలని, అవసరమైన చోట వీధి దీపాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పండుగకు ముందే పనులన్నీ పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ తిరుపతి, కౌన్సిలర్లు సునీత బాబు, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, భాస్కర్, పుణ్య బాబు, ఏఈ నరేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్, ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ వినయ్, జవాన్లు రాజు, రమేష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చెల్పూర్‌లో పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ



జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

గ్రామ పరిశుభ్రతలో కీలకపాత్ర పోషిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు అండగా నిలుస్తూ హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. సర్పంచ్ వంతడపుల కస్తూరి ఆధ్వర్యంలో గ్రామంలో పనిచేస్తున్న 8 మంది పారిశుద్ధ్య కార్మికులకు ఒక్కొక్కరికి రెండు జతల చొప్పున బట్టలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్, వార్డు సభ్యులు వేల్పుల సునీల్, పంజాల జ్యోతి, కారోబార్ మధుసూదన్, ఇతర సిబ్బంది మైపాల్, నమ్మయ్య, రహీం, బిల్ కలెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు కరెంటు, నీళ్లు వెంటనే అందించాలి



జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

వ్యవసాయానికి కావలసిన విద్యుత్తు, రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు ప్రభుత్వం అందించాలని కోరుతూ సోమవారం హుజురాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో ఎంపీడీవో తూర్పాటి సునీతకు పలువురు నాయకులు దరఖాస్తు అందించారు. అనంతరం ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, సామాజికవేత్త కౌన్సిలర్ వర్దినేని రవీందర్ రావు, రాజపల్లి సర్పంచ్ కట్కూరి మల్లారెడ్డి లు మాట్లాడుతూ.... ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడతాయని నిపుణులు ముందస్తుగా హెచ్చరించినా ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. వర్షాభావంతో సాగు చేసిన పంటలు చేతికందే సమయంలో ఎండిపోతున్నాయని, ఎల్ఎండి కింద ఆయకట్టుకు నీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి నీటిని లిఫ్ట్ చేయాల్సిన ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఎక్కడ మంచి పేరు వస్తుందో అనే భయంతో రైతులకు తీరని అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఒక తడి కోసం నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని కోరారు. అలాగే 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు. కేసీఆర్ ప్రభుత్వం హయాంలో రెప్పపాటు విద్యుత్ సరఫరా అంతరాయం వాటిల్లా లేదనే సంగతి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మామిడిపల్లి సాయి, బెదరకోట రవీందర్,బత్తుల సమ్మయ్య,పోతుల సంజీవ్, బెదరకోట శ్రీనివాస్ పాల్గొన్నారు.

అటవీ అధికారుల నిరంతర నిఘా, అంకితభావం..

ప్రాణాపాయం నుండి కొండగొర్రెను కాపాడిన వైనం..

బీర్ పూర్ ప్రభాత వార్త జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం లోని అడవులు, వన్యప్రాణుల రక్షణ విషయంలో అటవీ శాఖ అధికారులు చూపుతున్న నిరంతర నిఘా, అంకితభావం ఎంతో మందికి ఆదర్శప్రాయం. క్షణాల వ్యవధిలో స్పందించి ఒక మూగజీవానికి పునర్జన్మ ఇవ్వడంలో వారు చూపిన ప్రతిభ మరియు సమన్వయం అభినందనీయం. గ్రామస్థుల సహకారంతో వన్యప్రాణుల సంరక్షణకు అటవీ శాఖ అధికారులు ఎల్లప్పుడూ ముందుంటారని ఈ ఘటన మరోసారి నిరూపించింది. వివరాల లోకి వెళితే బీర్ పూర్ గ్రామానికి చెందిన రాజన్న అనే రైతు వ్యవసాయ బావి వద్దకు వెళ్లిన సమయంలో తీవ్ర దాహార్తితో అలసిపోయిన ఒక కొండ గొర్రెను గమనించారు. ఆ క్షణంలో ఆయన చూపిన మానవత్వం, అటవీ శాఖ అధికారులపై ఉన్న నమ్మకంతో వెంటనే గ్రామ సర్పంచ్ హరీష్ కి సమాచారం అందించారు. సర్పంచ్ వెంటనే స్పందించి అటవీ శాఖ అధికారులను అప్రమత్తం చేయడంతో ఈ రెస్క్యూ ఆపరేషన్ విజయ వంతమైంది. సమాచారం అందుకున్న వెంటనే అటవీశాఖ అధికారులు రంగంలోకి దిగారు. ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ చంద్రారెడ్డి, ప్రకాష్ రాథోడ్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఆనంద్ రావు, నవీన్ రవీందర్, జూనియర్ అసిస్టెంట్ గోపీనాథ్ రెడ్డి మరియు బేస్ క్యాంప్ సిబ్బంది నరసయ్య, నాగరాజ్ తదితరులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. అటవీ అధికారులు ఎంతో చురుగ్గా వ్యవహరించి, ప్రమాదంలో ఉన్న కొండ గొర్రెను సురక్షితంగా స్వాధీనం చేసుకున్నారు. వెంటనే దానిని



ధర్మపురి వెటర్నరీ డాక్టర్ వేణుగోపాల్ గారి వద్దకు తరలించి మెరుగైన వైద్యం అందించారు. డాక్టర్ వేణుగోపాల్ నిపుణులైన పద్ధతిలో చికిత్స అందించడంతో ఆ మూగజీవం త్వరగానే కోలుకుంది.కొండ గొర్రె పూర్తిగా ఆరోగ్యంగా ఉందని నిర్ధారించుకున్న తరువాత, ఉన్నత అధికారులు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనాథ్ ఆదేశాల మేరకు దానిని కరీంనగర్‌లోని డియర్ పార్కుకు సురక్షితంగా తరలించి అప్పగించినట్టు తెలియజేశారు. అత్యవసర సమయంలో స్పందించి కొండ గొర్రె ను సురక్షితంగా రక్షించడంలో కృషి చేసినటువంటి బీర్ పూర్ మండల అటవీశాఖ అధికారులను ధర్మపురి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనాథ్ మరియు ప్రజలు ప్రజా ప్రతినిధులు అభినందించారు.

పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ ॥ రోజుల పాటు కార్యక్రమాలు

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాఅక్టోబర్ 21 నుంచి 31 వరకు పలు కార్యక్రమాలు.. 21న స్మృతి పరేడ్



పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: దేశ శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల రక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ అక్టోబర్ 21 నుంచి 31వ తేదీ వరకు పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసుల సేవలు, విధులు, త్యాగాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పోలీస్ స్టేషన్లలో ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇందులో పోలీసుల ఆయుధాలు, సాంకేతిక పరిజ్ఞానం, ప్రజా రక్షణలో వారి పాత్రను వివరించనున్నారు. పోలీస్ సిబ్బందికి 2 కేటగిరీల్లో తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ భాషల్లో వ్యాసరచన పోటీలు నిర్వహిస్తారు. కానిస్టేబుల్ నుంచి ఏఎసఐ స్థాయి వరకు ఒక విభాగం, ఎసఐ, ఆపై స్థాయి అధికారులకు మరో విభాగంగా పోటీలు ఉంటాయి. ఒక్కో వ్యాసం 500 పదాలకు మించకూడదు. ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురికి అవార్డులతో పాటు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పిస్తారు. అమరవీరుల స్మరణార్థం రక్తదాన శిబిరాలు, సైకిల్ ర్యాలీలు నిర్వహించి యువత, విద్యార్థులను భాగస్వామ్యం చేయనున్నారు. పోలీస్ అమరవీరుల కుటుంబాలను అధికారులు స్వయంగా పరామర్శించి వారి సమస్యలను తెలుసుకోనున్నారు. అమరవీరుల విగ్రహాలు, చిత్రపటాల వద్ద గ్రామ పెద్దలు, యువత, విద్యార్థుల సమక్షంలో పోలీస్ అధికారులు నివాళులు అర్పిస్తారు. అమరవీరుల త్యాగాలు, పోలీసుల విధులు, ప్రజా రక్షణ అంశాలపై యువత, ఫోటోగ్రఫీ ఆసక్తి ఉన్నవారు షార్ట్ ఫిల్మ్, ఫొటోగ్రఫీ పోటీల్లో పాల్గొనాలని కమిషనర్ కోరారు. ఒక్కొక్కరు 3 ఫొటోలు, 3 నిమిషాలకు మించని షార్ట్ ఫిల్మ్ సమర్పించాలి. ఫొటోలు 10 8 అంగుళాల పరిమాణంలో ఉండాలి. షార్ట్ ఫిల్మ్‌ను పూర్తి వివరాలతో పెన్‌డ్రైవ్‌లో అందజేయాలి. అక్టోబర్ 23 సాయంత్రంలోగా ఫొటోలు, షార్ట్ ఫిల్మ్‌లను స్పెషల్ బ్రాంచ్ (ఎన్ ఐ బీ) కార్యాలయంలో సమర్పించాలి. కమిషనరేట్ స్థాయిలో ఎంపికైన 3 ఉత్తమ ఫొటోలు, షార్ట్ ఫిల్మ్‌లను రాష్ట్రస్థాయి పోటీలకు డీజీపీ కార్యాలయం, హైదరాబాద్‌కు పంపిస్తారు. అక్టోబర్ 21 నుంచి 31 వరకు పోలీస్ కళాబృందం ద్వారా పాటలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రధాన కూడళ్లలో అమరవీరుల బ్యానర్లు ఏర్పాటు చేస్తారు. అక్టోబర్ 21న పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో స్మృతి పరేడ్, పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమాలతో అమరవీరులకు నివాళులు అర్పించనున్నట్లు కమిషనర్ వెల్లడించారు.

దసరా, బతుకమ్మ వేళ అప్రమత్తత అవసరం

గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి సూచన

ఇళ్ల భద్రత నుంచి సైబర్ నేరాల వరకు జాగ్రత్తలు తప్పనిసరి

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: దసరా సెలవులు, బతుకమ్మ పండుగల సందర్భంగా ప్రజలు ఇళ్ల భద్రత, పిల్లల రక్షణ, సైబర్ భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి ఒక ప్రకటనలో సూచించారు. పండుగల సమయంలో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వెళ్లే అవకాశాన్ని ఆసరాగా చేసుకుని దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. సొంత ఊర్లకు వెళ్లే ముందు ఇంటి తలుపులు, కిటికీలకు పటిష్టంగా తాళాలు వేయాలని, నగదు, బంగారు ఆభరణాలు, విలువైన వస్తువులను ఇతరులకు కనిపించేలా ఉంచకూడదని తెలిపారు. ఇంట్లో ఎవరూ లేని విషయాన్ని అపరిచితులకు తెలియజేయవద్దని, అనుమానాస్పద వ్యక్తులు, నంబర్ ప్లేట్ లేని వాహనాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. కాలనీలు, అపార్ట్‌మెంట్లలో నివసించే వారు పరస్పరం అప్రమత్తంగా ఉంటూ అనుమానాస్పద కదలికలను పోలీసుల దృష్టికి తీసుకురావాలని, ఊరికి వెళ్లే ముందు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలని తెలిపారు. సెంట్రల్ లాక్ సిస్టమ్, సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్ వంటి భద్రతా పరికరాలు ఏర్పాటు చేసుకోవడం మంచిదన్నారు. ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లేవారు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సమాచారం అందిస్తే వివరాలు నమోదు చేసుకుని నిఘా ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు



బైకులు, కార్లు ఇవ్వకూడదని, పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారు, ఎవరితో వెళ్తున్నారు అనే విషయాలపై పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్ వినియోగం, రహదారి భద్రతపై పిల్లలకు అవగాహన కల్పించాలని కోరారు. సెలవుల్లో పిల్లలు సెల్‌ఫోన్లకు ఎక్కువ సమయం కేటాయించకుండా చూడాలని, సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫొటోలు, ఇంటి చిరునామా, కుటుంబ వివరాలు, ప్రయాణ సమాచారాన్ని బహిరంగంగా పంచుకోకుండా జాగ్రత్తలు చెప్పాలన్నారు. తెలియని వ్యక్తుల ఫ్రెండ్ రిక్వెస్ట్‌లను అంగీకరించవద్దని, అనుమానాస్పద లింకులు, ఫైల్స్ తెరవకూడదని, ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు, బ్యాంకు వివరాలు ఎవరికీ చెప్పకూడదని సూచించారు. వ్యక్తిగత ఫొటోలను మార్ఫింగ్ చేసి నకిలీ ఖాతాల ద్వారా దుర్వినియోగం చేసే ప్రమాదం ఉన్నందున వాటిని షేర్ చేసే విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఆన్‌లైన్‌లో బెదిరింపులు లేదా వేధింపులు ఎదురైతే వెంటనే తల్లిదండ్రులకు తెలియజేయాలని పేర్కొన్నారు. బస్సులు, రైళ్లు, రద్దీగా ఉండే ప్రాంతాల్లో ప్రయాణించే సమయంలో నగదు, బంగారు ఆభరణాలు, సెల్‌ఫోన్లు, హ్యాండ్‌బ్యాగుల భద్రతపై శ్రద్ధ వహించాలని, జేబు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విలువైన వస్తువులను తమ ఆధీనంలోనే ఉంచుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే సమీప పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. చిన్నపాటి నిర్లక్ష్యం దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలు, సైబర్ మోసాలకు దారితీసే అవకాశం ఉన్నందున ప్రజలు పోలీసుల సూచనలు పాటిస్తూ సహకరించాలని, కుటుంబ సభ్యులతో కలిసి దసరా, బతుకమ్మ పండుగలను ప్రశాంతంగా, సురక్షితంగా జరుపుకోవాలని కోరారు.





అంతర్గాంలో ప్రభుత్వ భూమి కబ్జా

ప్రజావాణిలో కలెక్టర్ కు గ్రామస్తుల ఫిర్యాదు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ అంతర్గాం గ్రామ శివారులోని ప్రభుత్వ రెవెన్యూ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని, వాటిని వెంటనే స్వాధీనం చేసుకొని రక్షించాలని కోరుతూ ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.గ్రామస్తుల కథనం ప్రకారం, అంతర్గాం శివారులోని సర్వే నంబర్ 523లో 27 గుంటలు,సర్వే నంబర్ 522లో దాదాపు 10 గుంటల ప్రభుత్వ భూమిని జగిత్యాలకు చెందిన కొండ లక్ష్మణ్ అనే వ్యక్తి ఆక్రమించి అక్రమంగా గోదాం నిర్మాణం చేపడుతున్నారు.ఈ విషయమై గతంలో మే 13న స్థానిక తహశీల్దార్‌కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేయగా,రెవెన్యూ సర్వేయర్ వచ్చి క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. సెప్టెంబర్ 24న నిర్వహించిన సర్వేలో సదరు స్థలం ప్రభుత్వ భూమిగానూ,అక్కడ అక్రమ ఆక్రమణ జరిగినట్లుగానూ అధికారులు అధికారికంగా నిర్ధారించారు.అయినప్పటికీ నిర్మాణాలు ఆగకపోగా, ప్రస్తుతం మరింత వేగంగా పనులు కొనసాగిస్తున్నారని నిరసన వ్యక్తం చేశారు.సర్వే నంబర్ 524 పట్టా భూమితో పాటు ప్రభుత్వ భూమిలో జరుగుతున్న ఈ నిర్మాణాలకు గ్రామపంచాయతీ నుంచి ఎలాంటి అనుమతులు కూడా తీసుకోలేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్న వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని,వెంటనే నిర్మాణాలను నిలిపివేసి, భూమికి స్పష్టమైన హద్దులు ఏర్పాటు చేసి కాపాడాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నక్కల రవీందర్ రెడ్డి, బోనగిరి నారాయణ, అదరవేణి రాజయ్య, కొట్టాల మల్లారెడ్డి,ఎల్లాల రాజిరెడ్డి, పడిగల స్వామి రెడ్డి,దండుగుల గంగారం,మరవేని మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

బండారికుంటలో భగ్గుమన్న ప్రజాగ్రహం

భారీ వాహనాలతో రోడ్డు ధ్వంసం.. ఇళ్లకు ముప్పుమొరం టిప్పర్ల బండ్లను అడ్డుకుని కాలనీవాసుల నిరసన

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి పట్టణంలోని 19వ వార్డు బండారికుంటలో రోడ్డు దుస్థితి, భారీ వాహనాల రాకపోకలతో ఎదురవుతున్న ఇబ్బందులపై కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం కాలనీవాసులు మొరం టిప్పర్ల బండ్లను అడ్డుకుని నిరసన తెలిపారు. అధిక లోడుతో వెళ్లే టిప్పర్ల కారణంగా రోడ్డు పూర్తిగా ధ్వంసమైందని, మిషన్ భగీరథ పైపులు పగిలి నీరు రోడ్డుపై పారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. బైపాస్ మార్గం లేకపోయినా దళిత, మైనార్టీ కుటుంబాలు నివ సించే ఇళ్ల మధ్య నుంచి భారీ వాహనాలు వెళ్తుండటంతో ఇళ్లు కంపిస్తున్నాయని, గోడలు దెబ్బతిని కూలిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. ఇప్పటికే ప్రాణనష్టం జరిగిందని, పలువురు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని పేర్కొన్నారు. 60 అడుగుల వెడల్పు రహదారులపై 30 అడుగుల టిప్పర్లు అధిక లోడుతో ప్రయాణించడం వల్ల సమీపంలోని ప్రైవేటు విద్యాసంస్థల విద్యార్థులు ప్రమాదాలకు గురై గాయపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బొంకూరి నవీన్, సుద్దాల శ్రీకాంత్, కనకం సాయి, సుద్దాల శ్రీధర్, నల్లాల తేజ, బొంకూరి అజయ్, ముల్కల వేణు, 19వ వార్డు ఏ ఐ ఎఫ్ బీ పార్టీ ఇన్‌చార్జ్ ఎండీ షఫీ, గౌస్, నవాబ్, రియాజ్, బొంకూరి భూలక్ష్మి, మొలకల హారిక, కుక్క మల్లీశ్వరి పాల్గొన్నారు.



ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన ఉపముఖ్యమంత్రి.. వ్యవసాయ శాఖ మంత్రుల వీడియో ప్రసంగం

చొప్పదండి,ప్రభాతవార్త: రానున్న కాలంలో ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు వ్యవసాయ ప్రణాళికలో తగిన మార్పులు చేసుకోవాలని, నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలు, స్వల్పకాలిక పంటలను సాగు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు రైతులకు సూచించారు. సోమవారం చొప్పదండి మండలంలోని గుమ్లాపూర్, చొప్పదండి, ఆర్నకొండ రైతు వేదికలలో నిర్వహించిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన రైతులకు వ్యవసాయ సూచనలు అందించారు. అనంతరం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తూ వ్యవసాయ ప్రణాళిక, పంటల ఎంపికలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కూడా రైతులను ఉద్దేశించి మాట్లాడారు. భారత వాతావరణ శాఖ అధికారులు రానున్న రెండు నెలల వాతావరణ పరిస్థితులు, వర్షపాత అంచనాలు, వ్యవసాయంపై వాటి ప్రభావం గురించి వివరించారు. అనంతరం వివిధ శాఖల కార్యదర్శులు ఆయా శాఖల పరిధిలోని పరిస్థితులను వివరించి, రైతులకు అవసరమైన సమాచారాన్ని అందించారు. ఈ సందర్భంగా రైతులు ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పంటల సాగు ప్రణాళికను రూపొందించుకోవాలని, నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని, వ్యవసాయ శాఖ అధికారుల సూచనల



మేరకు అనువైన పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. స్వల్పకాలిక పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా వాతావరణ అనిశ్చితి వల్ల కలిగే నష్టాలను తగ్గించుకునే అవకాశం ఉంటుందని వివరించారు. చొప్పదండి రైతు వేదికలో సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రియదర్శిని, మండల వ్యవసాయ అధికారి అంజిత్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు సంపత్, రమ్య, రైతులు పాల్గొన్నారు. గుమ్లాపూర్ రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారులు భావన, కవిత పాల్గొని రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌ను వీక్షించారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు ముందస్తు వ్యవసాయ ప్రణాళికతో సాగు చేపట్టి, అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ, వ్యవసాయ శాఖ అధికారుల సూచనలను పాటించాలని మండల వ్యవసాయ అధికారి కోరారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

వార్త న్యూస్ ఎఫెక్ట్

చొప్పదండి,ప్రభాతవార్త: ఇసుక మాఫియా చొప్పదండిలో విచ్చలవిడిగా అక్రమ రవాణాను చేస్తున్న నేపథ్యంలో వార్తా పత్రికలో చొప్పదండిలో విచ్చల విడిగా ఇసుక అక్రమ దందా శీర్షికన ప్రచురి తమైన వార్తకు చొప్పదండి పోలీసు లు స్పందించారు. ఈ మేరకు సోమవారం చొప్పదండి మండలంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న టి ఎస్02 యు సి 5262 నెంబర్ గల ట్రాక్టర్‌ను ఎస్సై ఎన్. రాజ్ కుమార్ ఆధ్వర్యంలోఎ ట్టుకున్నారు. గర్రెపల్లి నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని, సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను గుర్తించి బాధితుడికి అప్పగింత

చొప్పదండి,ప్రభాతవార్త: పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు సాంకేతిక పరిజ్ఞానాన్ని సిఇఐ ఆర్ పోర్టల్ ఉపయోగించి పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం మొబైల్ ఫోన్‌ను సంబంధిత బాధితుడికి పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రాజ్ కుమార్ తిరిగి అప్పగించారు.





పీహెచ్‌సీ ఫార్మసీలో రికార్డులను పరిశీలించిన జిల్లా ఉపవైద్యాధికారి

మల్యాల, ప్రభాతవార్త: మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను సోమవారం జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్ సందర్శించారు, ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు, అంతేకాకుండా, ఫార్మసీ విభాగంలో రోగులకు అందించే వివిధ రకాల మందులను రికార్డులను కూడా ఆయన పరిశీలించారు, పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రత పాటించాలన్నారు, కార్యక్రమంలో స్థానిక ఫార్మసిస్ట్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు,

శివప్రియను అభినందించిన కేంద్ర సహాయ మంత్రి



రామడుగు, ప్రభాతవార్త హైదరాబాద్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఉపన్యాస పోటీల్లో రామడుగు మోడల్ స్కూల్ విద్యార్థిని వడ్లూరి శివప్రియ మొదటి స్థానం సాధించింది. అలాగే తెలంగాణ ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన ఎలోక్యూషన్ పోటీలో కూడా జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనందున కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్, కరీంనగర్ మేయర్ శ్రీనివాస్ సోమవారం నాడు అభినందనలు తెలియజేశారు. వీరితో పాటు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మనోజ్ కుమార్, ఉపాధ్యాయులు నాగరాజు, రత్నాకర్,కట్ట రవీంద్రాచారి ,శ్రీనివాసాచారి,రాజేంద్రా చారి ఉన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి

12 మంది అధికారులు హాజరు అందిన దరఖాస్తు ఒక్కటి

జూలపల్లి,ప్రభాతవార్త: జూలపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో పద్మజ మాట్లాడుతూ ప్రజావాణికి ఒక్కటే దర ఖాస్తు వచ్చిందని తెలిపారు.జూలపల్లి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు గురించి దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ దత్తు ప్రసాద్ రావు,మండల విద్యాధికారి లక్ష్మణ్,హౌసింగ్ ఏఈ సాహితి, పాల్గొన్నారు.



చొప్పదండి వార్త





మున్సిపల్ అభివృద్ధికి పాలకవర్గం కట్టుబడి ఉంది మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్

చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి మునిసిపల్ అభివృద్ధిని పాలకవర్గం అంత సమన్వయంతో అభివృద్ధి చేసేందుకు నిబద్ధతతో కట్టుబడి ఉందని చొప్పదండి మునిసిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం చొప్పదండి పట్టణంలోని రెండవ వార్డులో కౌన్సిలర్ కొట్టే సునీత అశోక్ ఆధ్వర్యంలో మున్సిపల్ జనరల్ ఫండ్ 2.50 లక్షలతో చేపట్టిన డ్రైనేజీ నిర్మాణం పనులను చైర్ పర్సన్ వడ్లూరి సరితా శ్రీనివాస్ వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ సరితా శ్రీనివాస్ మాట్లాడుతూ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారంతో 14 వార్డులను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృత నిశ్చయంతో ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జిల్లా అర్చన శ్రవణ్ కుమార్, కనుమల్ల రాజశేఖర్, వడ్లూరి అనూష శ్యాంసుందర్, వలుగొత్తుల సురేష్, కొత్త సుమలత గంగారెడ్డి, రాజన్నల రాజు, గుర్రం రాజేందర్ రెడ్డి, పిట్టల వెంకటేష్, జిట్ట మంగ కుమార్, సింగిల్ విండో డైరెక్టర్ కొట్టె చందు, నూనె చందు తో పాటు పలువురు పాల్గొన్నారు.



బతుకమ్మ ఏర్పాట్లతో కోనేరుపల్లి గ్రామం ముస్తాబు

చొప్పదండి,ప్రభాతవార్త: మండల పరిధిలోని కోనేరుపల్లి గ్రామంలో సోమవారం సర్పంచ్ వేణుగోపాల్ రాజు నేతృత్వంలో రోడ్లను శుభ్రపరచడంతో పాటు ముళ్లపదలను తొలగించడం బ్లేడు ట్రాక్టర్ తో దగ్గర ఉండి ముస్తాబు చేయించారు. అలాగే బతుకమ్మ ఆడుకునే ప్రాంతం అంత పిచ్చి చెట్లతో, ముళ్లపదలతో ఉండడంతో వాటన్నిటిని తొలగించి పూర్తిస్థాయిలో చదును చేసి మహిళలు బతుకమ్మ ఆడుకునేందుకు సిద్ధం చేశారు.

అశోక్ ను పరామర్శించిన కౌన్సిలరు

చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి మున్సిపల్ పరిధిలోని రెండో వార్డు కౌన్సిలర్ కొట్టె సునిత అశోక్ రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో చికిత్స తీసుకొని ఇంట్లో రెస్ట్ తీసుకుంటున్న సందర్భంగా చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య లతోపాటు కౌన్సిలర్లు అశోక్ ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య, కౌన్సిలర్లు జిల్లా అర్చన శ్రవణ్ కుమార్, కనుమల్ల రాజశేఖర్, వడ్లూరి అనూష శ్యాంసుందర్, వలుగొత్తుల సురేష్, కొత్త సుమలత గంగారెడ్డి, రాజన్నల రాజు, గుర్రం రాజేందర్ రెడ్డి, పిట్టల వెంకటేష్, జిట్ట మంగ కుమార్, సింగిల్ విండో డైరెక్టర్ కొట్టె చందు, నూనె చందు తో పాటు పలువురు పాల్గొన్నారు.



ఊరి ఊరికో జమ్మి చెట్టు

గుడి గుడికో జమ్మి చెట్టు

బోయిన్ పల్లి ప్రభాత వార్త

రేణుక ఎల్లమ్మ ఆలయ ఆవరణలో జమ్మి మొక్కలు స్థబంపల్లి మాజీ సర్పంచ్ అక్కెనపెల్లి జ్యోతి కరుణాకర్ నాటారు.మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ గారు ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినీపల్లి మండలం స్తంబపల్లి గ్రామ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో పూజలు నిర్వహించి గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా జమ్మి మొక్క నాటే కార్యక్రమాన్ని మాజీ రాజ్యసభ సభ్యులు, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వ్యవస్థాపకులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన"ఊరి ఊరికో జమ్మి చెట్టు - గుడి గుడికో జమ్మి చెట్టు" కార్యక్రమంలో భాగంగా స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు అక్కినపల్లి కర్ణాకర్ ఆధ్వర్యంలో ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో జమ్మి మొక్కను నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ప్రారంభించిన హరితహారం స్ఫూర్తితో, హరితహారానికి తోడుగా జోగినిపల్లి సంతోష్ కుమార్ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమాన్ని ప్రారంభించి పర్యావరణ పరిరక్షణలో ప్రజలను భాగస్వాములను చేస్తున్నారని తెలిపారు.మన సంప్రదాయాలకు ప్రతీకగా



నిలిచే జమ్మి చెట్టును ప్రతి గ్రామంలో, ప్రతి ఆలయంలో నాటాలనే సంకల్పంతో "ఊరి ఊరికో జమ్మి చెట్టు - గుడి గుడికో జమ్మి చెట్టు" కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. భావితరాలకు పచ్చని ప్రకృతిని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షి ంచాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ చొప్పదండి నియోజకవర్గ ఇన్చార్జ్ బత్తిని కమలాకర్ గౌడ్, బి ఆర్ ఎస్ నాయకులు మల్లరపు చందు, ఏం డి హుస్సేన్, చింతలకోట రామస్వామి, నేరెళ్ళ మల్లేశం, అక్కెనపల్లి కనకయ్య, అక్కనపల్లి నరేష్, గడ్డం భార్గవ్, తంగళ్ళపల్లి హరీష్, అక్కెనపెల్లి అనిల్, ముత్యపు గణేష్, తునికి అఖిల్, తంగళ్ళపల్లి బింటు, బొంగాని ప్రమోద్, కొట్టేపెల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బోయినపల్లి మండల రెడ్డి సంక్షేమ సంఘం

అధ్యక్షులుగా చల్ల శ్రీనివాసరెడ్డి నియామకం

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయినపల్లి మండల రెడ్డి సంక్షేమ సంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. మండల కేంద్రంలో జరిగిన రెడ్డి సంఘ సమావేశంలో రెండు సంవత్సరాల పాటు కొనసాగే బోయినపల్లి మండల రెడ్డి సంక్షేమ సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నిమ్మ వినోద్ రెడ్డి మాట్లాడుతూ బోయినపల్లి మండలంలో రెడ్డి సంక్షేమ సంఘం ఏర్పాటు చేసుకోవాలని ఎన్నో ఏళ్ల కాలాన్ని అన్నారు ఆ కల ఇప్పుడు నెరవేరిందని, రెడ్డి కుల సంక్షేమ ధ్యేయంగా పనిచేసేందుకు కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రెడ్డి కులస్తులలో కూడా పేద మధ్యతరగతి వారు ఉన్నారని వారికి ఏదో ఒకటి చేయాలి ఉద్దేశంతో ఈ కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అధ్యక్షులుగా చల్ల శ్రీనివాస్ రెడ్డిఉపాధ్యక్షులుగా గుడి శ్రీనివాస్ రెడ్డి, ముచ్చ శ్రీనివాస్ రెడ్డి, మానేరు లక్ష్మారెడ్డి, ముచ్చ శేఖర్ రెడ్డి కార్యదర్శిగా మిట్టపల్లి శ్రీనివాస్ రెడ్డిసంయుక్త కార్యదర్శులుగా పాశం



నారాయణరెడ్డి, కంకణాల పురుషోత్తం రెడ్డి, ధ్యావ నరేందర్ రెడ్డి, గోలి శ్రీనివాస్ రెడ్డికోశాధికారిగా, డబ్బు వెంకట్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘ సభ్యులు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు చల్లా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అధ్యక్షులుగా చేసినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎల్లవేళలా వెన్నంటూ ఉంటూ రెడ్డి సంక్షేమ సంఘానికి కృషి చేస్తానని అన్నారు తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

పామాయిల్ పెంపకం తో రైతులకు లాభాలుసర్పంచ్ నల్ల మోహన్

బోయిన్ పల్లి ప్రభాత వార్త

రైతులు పామాయిల్ తోటలపై దృష్టి సారించి పామాయిల్ తోటలను పెట్టి అధిక లాభాలు పొందాలని సర్పంచ్ నల్ల మోహన్ అన్నారుబోయినపల్లి మండల కేంద్రం లోని రైతులు ఎడపల్లి నరేష్ కొండయ్య లు పామాయిల్ తోట పెట్టగా సర్పంచ్ నల్లమోహన్ పామాయిల్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఆయిల్ ఫామ్ పంట లాభదాయకమైనది మరియు నీళ్ల తక్కువ తీసుకుని పంట మరియు వరి ఎకరం పండించే దానిలో ఐదు ఎకరాలు ఆయిల్ ఫామ్ పండించుకోవచ్చు అలాగే ప్రస్తుతం నీరు తక్కువగా వుంది కాబట్టి కూరగాయలు మరియు ఆర్తడి పంటలు వేసుకోవాలని సూచించారూ. ప్రభుత్వం పామేల్ టోటల్ పెట్టా రైతులకు సబ్సిడీ కింద డ్రిప్ తో పాటు మొక్కలను అందిస్తుందని అన్నారు.పరిస్థితుల్లో ప్రతి వానచినుకుని సంరక్షి ంచుకుంటే నే ప్రయోజనం ఉంటుంది కనుక వీబీ జి రామ్ పథకం కింద రైతులు తమ బోర్ల చుట్టూ రీచార్జ్ గుంతలను తవ్వుకోవాలని, దీనికి అయ్యే ఖర్చు సుమారు 36000/ ప్రభుత్వం సన్న, చిన్నకారు రైతులకు 100 శాతం రాయితీపై అందచేస్తుందని తెలిపారు.పంట కుంటలు



వరద నీటిని నిల్వ చేసుకోవడానికి ఒక గుంట స్థలం లో 72000/ రూపాయలతో 100 శాతం రాయితీ పై నిర్మించుకోవచ్చని, ప్రభుత్వ భూముల్లో, కొండ ప్రాంతాల్లో లఊరకుంట నిర్మాణాలు, ఇంటి నుండి వచ్చే మురుగు నీటిని ఆదా చేసుకోవడానికి ఇంకుడు గుంత 6,700 రూపాయల తో వీబీ జి రామ్ పథకం కింద నిర్మించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మెరుపుల జలంధర్, ఫీల్డ్ అసిస్టెంట్ మహేందర్

ఎల్‌నినో ప్రభావంతో యాసంగి సాగుపై రైతులు అప్రమత్తంగా ఉండాలి

వీడియో కాన్ఫరెన్స్ లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

చందుర్తి, అక్టోబర్ 12 ప్రభాతవార్త

ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం లోటు, సాగునీటి కొరత ఏర్పడే అవకాశాల నేపథ్యంలో రైతులు యాసంగి పంటల సాగుపై అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం రైతులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ నీటి లభ్యతను బట్టి పంటలను ఎంపిక చేసుకోవాలని, అధిక నీరు అవసరమయ్యే పంటల సాగుపై పునరాలోచించాలని కోరారు.తక్కువ నీటితో పండే పప్పుధాన్యాలు, నూనెగింజలు, స్వల్పకాలిక పంటలను సాగు చేసేందుకు వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకోవాలని సూచించారు. ప్రాజెక్టులు, చెరువులు, భూగర్భ జలాల పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని అధికారులు రైతులకు అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమంలో చందుర్తి. సనుగుల సింగిల్ విండో చైర్మన్ లు గసికంటి ప్రభాకర్. ఎగోళపు శ్రీనివాస్. వ్యవసాయ



అధికారి దుర్గరాజు ఎంపీడీవో రాధ. తాహాసిల్దార్ భూపతి. ఏపీఎం కళ్యాణి. ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ. వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రవీణ్, శారద.శ్వేత. సింగిల్ విండో డైరెక్టర్లు. మార్కెట్ కమిటీ డైరెక్టర్లు.రైతులు పాల్గొన్నారు.

వేములవాడ వార్త

గాయత్రి దేవి అవతారంలో అమ్మవారు

ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు

చందుర్తి: ప్రభాతవార్త



దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో పల్లె మీద యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత అమ్మవారు రెండవ రోజు గాయత్రీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. యువ చైతన్య యూత్ క్లబ్ సభ్యులు మ్యాకల రాజు, పందిరి శ్రీనివాస్. తాళ్ల పెల్లి కాశీనాథం. అటుకుల మధు. ఆడగట్ల గంగాధర్. గడ్డం అనిల్ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భవాని దీక్ష చేపట్టారు. అలాగే మిగతా గ్రామాల్లో కూడా భక్తుల దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

భీమన్న సేవలో వరంగల్ ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి



వేములవాడ ప్రభాతవార్త

:వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన భీమన్నను సోమవారం వరంగల్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి దర్శించుకున్నారు. ఆలయంలోకి చేరుకున్న ఆయనకు ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. గర్భాలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేయగా ఆలయ అధికారులు స్వామివారి ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

బ్రహ్మచారిణి అలంకారంలో అమ్మవారు.

..వేములవాడ ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి అనుబంధమైన భీమేశ్వర స్వామి ఆలయం లో దేవీ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా 2 వ రోజు బ్రహ్మచారిణి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఆలయంలో అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.దేవీ నవరాత్రుల్లో భాగంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని కుంకుమ పూజలు చేసుకున్నారు. సాయంత్రం పల్లకి సేవ వాహనంపై అమ్మవారి పెద్దసేవ ఊరేగించారు.

ఇందిరమ్మ గృహ నిర్మాణానికి భూమి పూజ

చందుర్తి: ప్రభాత వార్త చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో పల్లి నవ్య ప్రశాంత్ గౌడ్ ఇందిరమ్మ గృహ నిర్మాణానికి సింగిల్ విండో చైర్మన్ గసికంటి ప్రభాకర్ సోమవారం భూమి పూజ చేశారు . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మంజూరు చేసిన 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు. గ్రామానికి ఇందిరమ్మ గృహాలను మంజూరు చేసిన స్థానిక ఎమ్మెల్యే. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎదురుగట్ల అజయ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పసుల ప్రణయ్ కుమార్ సింగిల్ విండో డైరెక్టర్ లాండే సుజాతసత్యయ్య నాయకులు సుధాకర్. లింగన్న, గడ్డం దేవయ్య, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వాతావరణ పరిస్థితులపై అప్రమత్తంగా ఉండాలి

సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

మంథని రూరల్ ప్రభాతవార్త:

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వాతావరణ పరిస్థితులపై అప్రమత్తంగా ఉండాలని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. మంథని మండలం సూరయ్యపల్లి రైతు వేదికలో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో ఎల్‌నినో ప్రభావం, వ్యవసాయ రంగంపై దాని ప్రభావం, రైతులకు ఎదురయ్యే సమస్యలు, తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, చీఫ్ సెక్రటరీ సంజయ్ జాజు, వ్యవసాయ, సహకార శాఖ కమిషనర్లు, శాస్త్రవేత్తలు పాల్గొని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతంలో మార్పులు చోటుచేసుకున్నందున రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించాలని సూచించారు. నీటి వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఆరు తడి పంటల సాగుపై ప్రణాళికలు రూపొందించుకోవాలని పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం తీసుకునే చర్యలకు సహకార రంగం ద్వారా తోడ్పాటు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ఐటి, పరిశ్రమలు, శాసన సభ



వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వానకాలం పంటలను కాపాడేందుకు పలు ప్రత్యేక ముందస్తు చర్యలు చేపడుతున్నారని, అంతే గాకుండా రాబోయే డిసెంబర్ నాటికి ఎల్ నినో ప్రభావం తీవ్ర రూపం దాల్చనుందని, రబీ సీజన్ లో తక్కువ నీటి వినియోగం గల పప్పు దినుసులు, మొక్క జొన్న లాంటి పంటలు వేసుకోవాలని సూచిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న, సర్పంచులు లక్కాకుల సత్యనారాయణ, మేడ రాజయ్య, ఏవో నవ్య, ఏఈవో లు ప్రత్యూష, శివ కుమార్, మురళి మధు, మధుకర్, హారిక, సౌమ్య, ఏపీఎం, మహిళలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి ముప్పు... ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టి సారించాలి

యాసంగి సాగుపై రైతులకు మంత్రుల సూచనలు
వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అవగాహన

ముత్తారం, ప్రభాతవార్త:

రాబోయే యాసంగి పంట కాలంలో నీటి కొరతను అధిగమించేందుకు రైతులు పంటల ఎంపికలో మార్పులు చేసుకోవాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. ఎల్ నినో ప్రభావంతో నీటి లభ్యత తగ్గే అవకాశాలున్న నేపథ్యంలో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సాగు విధానాలపై దిశానిర్దేశం చేశారు. ముత్తారం మండలంలోని మైదంబండ, ఖమ్మంపల్లి రైతు వేదికల నుంచి రైతులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. నీటి వినియోగం అధికంగా ఉండే వరి సాగును పరిమితం చేసి, అదే నీటితో ఇతర పంటలు పండించేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని తెలిపారు. ఆయిల్ పామ్, కూరగాయలతో పాటు పెసర, మినుము, బబ్బెర, ఉలవలు వంటి అపరాల పంటలు, నువ్వులు, వేరుశనగ, ప్రొద్దుతిరుగుడు, కుసుమ వంటి నూనెగింజల పంటలను ఎంచుకోవాలని సూచించారు. నీటి వృథాను అరికట్టేందుకు బిందు సేద్యం, తుంపర సేద్యం పద్ధతులు పాటించాలని, ఇంకుడు గుంతల ద్వారా భూగర్భ జలాల పెంపునకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పశుగ్రాస అవసరాలను ముందుగానే గుర్తించి వరి కోతల



తర్వాత గడ్డిని కాల్చకుండా చుట్టలుగా కట్టి భద్రపరచుకోవాలని తెలిపారు. పచ్చి మేత కోసం జొన్న, సూపర్ నేపియర్, హెడ్జ్ లూసర్న్, బర్సీమ్, అలసంద, మొక్కజొన్న పంటలు సాగు చేయాలని సూచించారు. ఈ కాన్ఫరెన్స్‌లో మైదంబండ రైతు వేదిక నుంచి సర్పంచులు అత్తె చంద్రమోళి, చొప్పరి సంపత్, ప్రజాప్రతినిధులు మెంగని తిరుపతి, గాదం శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి జె. అనూష, ఏపీఎం జి. స్వరూపారాణి, ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ ఎం. అజయ్, సీసీ తిరుపతి, రైతులు పాల్గొన్నారు.

ముత్తారం పీ హెచ్ సీ పూల పండుగ శోభ

డాక్టర్ అమరేందర్ రావు ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు
సంప్రదాయ దుస్తుల్లో ఆట పాటలతో ఆకట్టుకున్న మహిళా ఉద్యోగులు

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బతుకమ్మ పాటలు, ఆటలతో సందడిగా మారింది. మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు ఆధ్వర్యంలో ఆసుపత్రి సిబ్బంది బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు. మహిళా ఉద్యోగులంతా కలిసి వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి, సంప్రదాయ పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే ఈ పండుగను ఆరోగ్య కేంద్రంలో నిర్వహించడం ద్వారా సిబ్బందిలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ మహిళల ఐక్యతకు, తెలంగాణ



సాంస్కృతిక వైభవానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఉద్యోగుల మధ్య స్నేహభావాన్ని, పరస్పర సహకారాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. మహిళా ఉద్యోగులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో ఆసుపత్రి సిబ్బంది, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

చికిత్స కోసం!!కూ!!రశివాన్ష్ కి రెండు.లక్షల యాభయి వేల రూపాయల ఎల్ఓసీ

అనారోగ్యంతో బాధపడుతున్న కూర శివాన్ష్ కి మంత్రి శ్రీధర్‌బాబు భరోసా
వైద్య సహాయం మంజూరు చేయించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన కూర నాగరాజు కుమారుడు శివాన్ష్ న్యూరో కి సంబంధించిన వ్యాధితో బాధపడగా తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను కల్వచర్ల ప్రజాప్రతినిధుల ద్వారా సంప్రదించగా వైద్య చికిత్స కోసం సీఎంఆర్ఎఫ్ ద్వారా రెండు.లక్షల యాభయి వేల



రూపాయల ఎల్ఓసీ మంజూరు చేయించారు సంబంధిత ఎల్ఓసీ పత్రాలను హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయన ఆసుపత్రి సహాయకులు అందజేసినట్లు వెల్లడించారు. వైద్య చికిత్స సమయంలో ఆర్థికంగా అండగా నిలిచిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు కూర నాగరాజు మరియు కుటుంబ క్లిష్ట పరిస్థితుల్లో ప్రభుత్వం, తమకు ఎంతో ధైర్యాన్నిచ్చిందని సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాప్రతినిధుల సహకారం అందడం పేర్కొన్నారు.

మంథని వార్త



బతుకమ్మ వేడుకలకు సిద్ధమవుతున్న దుబ్బపల్లి

మంథని రూరల్ ప్రభాతవార్త:

సద్దుల బతుకమ్మ వేడుకల కోసం మంథని మండలంలోని దుబ్బపల్లి గ్రామం సిద్ధమవుతోంది. సోమవారం సర్పంచ్ ఎర్రవల్లి కృష్ణవేణి నరేష్ రావు ఆధ్వర్యంలో సమీపంలోని వాగు వద్ద చదును చేసి బతుకమ్మ నిర్వహణ కోసం ఏర్పాటు చేస్తున్నారు. బతుకమ్మ వేడుకలను మరింత సుందరంగా, పవిత్రంగా జరుపుకునేందుకు వాగు వద్ద జెసిబి సహాయంతో చెత్తాచెదారం ముళ్ళ పొదలను తొలగించారు. పర్యావరణాన్ని పరీక్ష రక్షి ంచుకుంటూ మన సాంప్రదాయాన్ని కాపాడుకోవాలని సర్పంచ్ కోరారు.

మద్యం వద్దు ఆరోగ్యం ముద్దు సర్పంచ్ సుంకరి మహేందర్



ముస్త్యాలలో మద్యపాన నిషేధంపై అవగాహన ర్యాలీ

రామగిరి ప్రభాతవార్త

మద్యం వద్దు ఆరోగ్యం ముద్దు అని మద్యం వల్ల అనేక కుటుంబాలు నాశనం అవుతున్నాయనిముస్త్యాల సర్పంచ్ సుంకరి మహేందర్ అన్నారు. సోమవారం రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మద్యపాన నిషేధంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు."తాగటం నీకు ఆనందం కావచ్చు... కానీ అది నీ కుటుంబానికి విషాదం" అనే నినాదంతో గ్రామస్తులు ర్యాలీ చేపట్టి, మద్యం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాసినేని వినోద సత్యనారాయణ,పంచాయతీ కార్యదర్శి ఆసియా నిషత్, వార్డు సభ్యులు నీలం శ్రీనివాస్, దేగ సందీప్ కుమార్, సుందిళ్ల శారద, గోషిక రాజనర్సయ్య, జనగామ కనకతారా, గుమ్మడి మల్లయ్య, ఎం ఎల్ హెచ్ పి రూప, ఏఎన్ఎం స్వరూప, ఆశా వర్కర్ నీలా, అంగన్వాడీ టీచర్ నాగమణి, ఫీల్డ్ అసిస్టెంట్ సంపత్, గ్రామ మహిళలు, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



ప్రజలకు ఉపయోగపడే చిత్రాలు తీయాలి

మాజీ సర్పంచ్ ఎండి మంజూరు

రామగిరి ప్రభాతవార్త

ప్రజలకు ఉపయోగపడే చిత్రాలు తీయాలని లొంగకేసారం మాజీ సర్పంచ్ ఎండి మంజూర్ అన్నారు. సోమవారం రామగిరి మండలంలోని లొంగకేసారం శివారులో ఎండి మంజూరు యొక్క ఫామ్ హౌస్ లో హెల్పింగ్ నేచర్ అనే లఘు చిత్రం షూటింగ్ ప్రారంభం కాగా కొబ్బరికాయ కొట్టి షూటింగ్ ప్రారంభించారు .ఈ సందర్భంగా మంజూర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కళాకారులను ప్రోత్సహించాలని కొత్తదనం ఉన్న లఘు చిత్రాలను తీసి ప్రజలకు ఉపయోగపడేలా చూడాలని పేర్కొన్నారు. ఇటువంటి లఘు చిత్రాల కోసం తాను సహాయ సహకారాలు అందిస్తానని

దుర్గామాత సన్నిధిలో 12 కుండీల గాయత్రి హోమం

గాయత్రి పరివార్ ఆధ్వర్యంలో లోకకళ్యాణం కోసం ప్రత్యేక హోమం

గొల్లపల్లి, ప్రభాతవార్త:

దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు గొల్లపల్లి మండలవ్యాప్తంగా అమ్మవారి నామస్మరణతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా మండలంలోని రాపల్లి గ్రామంలో నవదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత సన్నిధిలో సోమవారం గాయత్రి పరివార్ శాంతికుంజ్, హరిద్వార్‌కు చెందిన జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో 12 కుండీల గాయత్రి హోమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గాయత్రి పరివార్ జగిత్యాల శాఖ నిర్వాహకులు వేముల రామిరెడ్డి మాట్లాడుతూ, లోకకళ్యాణాన్ని కాంక్షిస్తూ ఈ హోమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. గాయత్రి హోమం మనస్సుకు ప్రశాంతతను చేకూర్చడంతో పాటు ఆధ్యాత్మిక చింతనను పెంపొందించి, సానుకూల దృక్పథాన్ని అలవర్చుకునేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. మండల కేంద్రంలో విజయదుర్గ సేవా సమితి, నవదుర్గ సేవా సమితుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని పలు ఆలయాలు, అమ్మవారి మండపాల్లో ప్రత్యేక అలంకరణలు, పూజా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. గొల్లపల్లిలో అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవిగా, కాలభైరవ సహిత దుర్గాదేవి ఆలయంలో , భీమ్రాజ్‌పల్లిలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో, రాఘవపట్నంలోని అమ్మ భవాని



సేవా సమితి మండపంలో, నవదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో, ఇస్రాజ్‌పల్లిలోని గాయత్రి మాత ఆలయంలో, శ్రీ దుర్గా సేవా సమితి మల్లన్న పేటలో అమ్మవారు గాయత్రి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. లోకకళ్యాణం, ప్రజలందరి సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమాల్లో గాయత్రి పరివార్ సభ్యులు ఏలగందుల సుధాకర్, విజ్జుల భూమారెడ్డి, కుందారపు ప్రభాకర్, తుమ్మనపల్లి రాజేశం, రాపల్లి నవదుర్గ సేవా సమితి సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు, భవానీ దీక్షాపరులు, ప్రజాప్రతినిధులు, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మూఢనమ్మకాల పేరుతో దాడులు, హత్యలు.. నిర్మూలన చట్టం చేయాలి

భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్

పెగడపల్లి, ప్రభాతవార్త:

తెలంగాణలో మూఢనమ్మకాల పేరుతో దాడులు, హత్యలు చోటుచేసుకోవడం బాధాకరమని, వీటిని అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మూఢనమ్మకాల నిర్మూలన చట్టాన్ని తీసుకురావాలని భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్ డిమాండ్ చేశారు. సోమవారం పెగడపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో గత మూడు నెలలుగా మంత్రాలు, చేతబడుల పేరుతో దాడులు, హత్యలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం నోముల గ్రామంలో మంత్రాలు చేస్తున్నారనే నెపంతో వృద్ధురాలిని చెట్టుకు కట్టేసి కొట్టారని, మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం నిల్కి వెంకటాపూర్‌లో చేతబడి ఆరోపణలతో ఓ వ్యక్తిని గొడ్డలితో నరికి హత్య చేసినట్లు పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వృద్ధురాలిని చెట్టుకు కట్టేసి కాళ్లకు మేకులు కొట్టిన ఘటన, మెదక్ జిల్లా టేక్మాల్ మండలం ఎల్లుపేటలో కన్నతల్లిపై డీజిల్ పోసి నిప్పంటించి చంపిన ఘటనలు సమాజాన్ని



కలచివేస్తున్నాయని అన్నారు. శాస్త్ర, సాంకేతిక రంగాలు అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత కాలంలోనూ గ్రామాలు, పట్టణాలు, విద్యాసంస్థల్లో మూఢనమ్మకాలు పెరగడం ఆందోళనకరమన్నారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలోనూ మంత్రాలు, మైసమ్మ పేరుతో ఉపాధ్యాయురాలిపై వివాదం తలెత్తినట్లు ప్రస్తావించారు. ప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు పాఠశాలలు, కళాశాలలు, గ్రామాల్లో స్వచ్ఛంద సంస్థల సహకారంతో అవగాహన సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. మూఢనమ్మకాల వల్ల అమాయకులు ప్రాణాలు కోల్పోకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఉప్పులేటి నరేష్ కోరారు.

నియోజకవర్గ స్థాయి ఐపీఎల్ క్రికెట్ టోర్నీ విజేతగా

శ్రీహరి సోల్జర్స్ రన్నరప్‌గా ఆర్.ఆర్. కింగ్స్..

పెగడపల్లి, ప్రభాతవార్త:

నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంట్‌లో శ్రీహరి సోల్జర్స్ జట్టు ప్రథమ బహుమతి సాధించగా, ఆర్.ఆర్. కింగ్స్ జట్టు ద్వితీయ బహుమతి గెలుచుకుంది. టోర్నమెంట్ నిర్వాహకులు అజ్మీరా ఇంద్రు నాయక్, అర్జున్ ప్రత్యేక చొరవతో పోటీలు విజయవంతంగా నిర్వహించారు. అనంతరం విజేత జట్లకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, మద్దులపల్లి గ్రామ సర్పంచ్ బలరాం రెడ్డి, ఉప సర్పంచ్ పెంటల తిరుపతి, శంకరయ్య, వార్డు సభ్యుడు పెంటల శ్రీను, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు



లోక మల్లారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ నాగవత్ తిరుపతి నాయక్, నాయకులు ఉప్పులంచ లక్ష్మణ్, చాట్ల భాస్కర్, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొని విజేత జట్లకు అభినందనలు తెలిపారు.

వాగేశ్వరి ఫార్మసీ కళాశాలలో నూతన విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం

తిమ్మాపూర్,ప్రభాత వార్త,

అక్టోబర్ 12:విద్యార్థులు క్రమశిక్షణ, నిబద్ధతతో చదువుతూ సమాజానికి ఉపయోగపడే నూతన ఔషధాల రూపకల్పనకు కృషి చేయాలని వాగేశ్వరి విద్యా సంస్థల ప్రధాన కార్యదర్శి డాక్టర్ గంద్ర శ్రీనివాస్ రెడ్డి సూచించారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని రామకృష్ణ కాలనీలో గల వాగేశ్వరి ఫార్మసీ కళాశాలలో నూతన విద్యా సంవత్సరంలో బి.ఫార్మసీ, ఫార్మా డి కోర్సుల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థినీ, విద్యార్థులకు సోమవారం ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ గంద్ర శ్రీనివాస్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కళాశాలలో అందుబాటులో ఉన్న వనరులు, ప్రయోగశాలలను విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేద ప్రజలకు సైతం అందుబాటులో ఉండేలా తక్కువ ఖర్చుతో నాణ్యమైన నూతన ఔషధాలను అభివృద్ధి చేసేందుకు పరిశోధనలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకొని నిరంతరం జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. ఉన్నత లక్ష్యాలను సాధించాలంటే క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర అధ్యయనం అవసరమన్నారు. మొబైల్ ఫోన్లను అవసరమైన మేరకే వినియోగిస్తూ విద్యాభ్యాసంపై ప్రత్యేక దృష్టి సారించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి డాక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి,



సంస్థ సభ్యులు వినోద్, స్నేహ ప్రకాష్ రెడ్డి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ ఆర్. రామకృష్ణ, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



యాసంగిలో ఆరుతడి పంటలు సాగు చేయాలి



ధర్మపురి, ప్రభాతవార్త:

ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గి, భూగర్భ జలాలు పడిపోతున్న నేపథ్యంలో రైతులు యాసంగిలో ఆరుతడి పంటలు సాగు చేయాలని రైతు విజ్ఞాన కేంద్రం జగిత్యాల సమన్వయకర్త డా. తిరుపతి సూచించారు. ధర్మపురి మండలం నగరం గ్రామంలో సోమవారం రైతు విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎల్‌నినో ప్రభావం, ఆరుతడి పంటల సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పరిస్థితులకు అనువైన ఆరుతడి పంటలు, వాటి సాగు విధానాలపై రైతులకు వివరించారు. గ్రామ సర్పంచ్ చిలుముల లక్ష్మణ్ మాట్లాడుతూ రానున్న నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని రైతులు ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యమివ్వాలని కోరారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి



ధర్మపురి, ప్రభాతవార్త:

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందించడంతో పాటు క్రీడాస్ఫూర్తిని అలవర్చుతాయని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి అన్నారు. సోమవారం ధర్మపురి పట్టణంలో నిర్వహిస్తున్న మండల స్థాయి డీపీఎల్ క్రికెట్ టోర్నీని వారు ప్రారంభించారు. గొల్ల మల్లేష్, భోగ మహేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ టోర్నీలో 10 జట్లు పాల్గొంటున్నాయి. ఈ సందర్భంగా విజేత, రన్నరప్ కప్పులను ఆవిష్కరించి, టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభించారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వేముల రాజేష్, సంగి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మచారిణి రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారు



ధర్మపురి, ప్రభాతవార్త:

దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ధర్మపురి శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, మంగళవారం బ్రహ్మచారిణి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకం, అష్టోత్తర శతనామార్చన, పుష్పార్చన, హారతి తదితర పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజలు

బ్యాంకులు, ఏటీఎంల భద్రతలో నిర్లక్ష్యం వద్దు

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా
సీసీ కెమెరాలు, అలారం వ్యవస్థలు తప్పనిసరి..
శ్రీబ్యాంకు అధికారులతో సమీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: బ్యాంకులు, ఏటీఎంల వద్ద నేరాలను అరికట్టేందుకు బ్యాంకు అధికారులు, సిబ్బంది పోలీసులతో సమన్వయంతో పనిచేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌ల ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, వివిధ బ్యాంకుల అధికారులతో భద్రతా ప్రమాణాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలో పెద్దపల్లి జోన్‌లో 109 బ్యాంకులు, 79 ఏటీఎం కేంద్రాలు, మంచిర్యాల జోన్‌లో 109 బ్యాంకులు, 89 ఏటీఎం కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ప్రతి ఏటీఎంలో 24 గంటల సెక్యూరిటీ గార్డు, నాణ్యమైన సీసీ కెమెరాలు, అలారం వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. పోలీసుల భద్రతా తనిఖీల్లో కొన్ని కేంద్రాల్లో నాణ్యత లేని కెమెరాలు, సెక్యూరిటీ గార్డులు లేని పరిస్థితులు గుర్తించామని పేర్కొన్నారు. బ్యాంకు ప్రవేశ ద్వారం వద్ద డీఎఫ్ఎండీ, సెక్యూరిటీ గార్డులకు హెచ్‌హెచ్ఎండీ అందుబాటులో ఉంచాలని, గార్డుల ఫొటోలు, వ్యక్తిగత వివరాలను రికార్డుల్లో భద్రపరచాలని సూచించారు. దోపిడీలు, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేలా బ్యాంకు ఉద్యోగులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని అన్నారు. సీసీ కెమెరాలను ధ్వంసం చేయడం, డీవీఆర్‌లను ఎత్తుకెళ్లడం వంటి ఘటనలను అడ్డుకునేందుకు



వాటిని సురక్షితమైన రహస్య ప్రదేశంలో ఏర్పాటు చేయాలని సూచించారు. బ్యాంకుల లోపల, బయట అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలను గమనించాలని, అటెన్షన్ డైవర్షన్ గ్యాంగ్‌లను గుర్తించేలా సెక్యూరిటీ సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని తెలిపారు. ఏటీఎంలలో నగదు నింపే ముందు స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని, తద్వారా బ్లూకోట్స్, పెట్రోకార్ సిబ్బందిని అప్రమత్తం చేయవచ్చన్నారు. పోలీస్ స్టేషన్ల ఫోన్ నంబర్లు, హెల్ప్‌లైన్ వివరాలను బ్యాంకుల్లో స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేయాలని సూచించారు. సెలవు రోజులు, తెల్లవారుజామున, బ్యాంకులు తెరిచే సమయంలో, మూసే వేళల్లో, భోజన విరామ సమయంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. అనుమానాస్పద పరిస్థితులు ఎదురైతే వెంటనే డయల్ 112కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. బ్యాంకు పని వేళల్లో గార్డులు ప్రధాన ద్వారం వద్ద విధులు నిర్వహించాలని, పని ముగిసిన తర్వాత తలుపులు పూర్తిగా మూసిన అనంతరమే సిబ్బంది బయటకు వెళ్లాలని సూచించారు. నగదు, బంగారం తీసుకుని వెళ్లే ఖాతాదారులను దుండగులు వెంబడించే ప్రమాదం ఉన్నందున వారిపై నిఘా ఉంచాలని, పార్కింగ్ ప్రాంతాల్లోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాత్రి వేళల్లో గార్డుల పనితీరును ఆకస్మికంగా తనిఖీ చేయాలని స్పష్టం చేశారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, రామగుండం సీఐ కృష్ణ కుమార్, మంచిర్యాల టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్ రావు, గోదావరిఖని 1 టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సీసీఎస్ ఎస్ ఐలు, వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభకు పట్టుదలే పునాది

మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి
ట్రినిటీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు
విద్యా, క్రీడా విజేతలకు పురస్కారాలు

పెద్దపల్లి, ప్రభాతవార్త: జీవితంలో స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణతో కృషి చేస్తే విజయాన్ని సాధించడం సులభమవుతుందని మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి పేర్కొన్నారు. పెద్దపల్లి మండలంలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో సోమవారం ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల బీటెక్ విద్యార్థుల ఫ్రెషర్స్ డే ఆగమనం 2కే26 వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మమతా రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ట్రినిటీ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు ఉద్యోగాలు లభించేలా రానున్న రోజుల్లో మెగా ఉద్యోగ మేళా నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తామని చెప్పారు. పెద్దపల్లి జిల్లాలో తొలి ఇంజనీరింగ్ కళాశాలగా నిలిచిన ట్రినిటీ నాక్ గుర్తింపు, స్వయంప్రతిపత్తి హోదా సాధించడం ప్రశంసనీయమన్నారు. విద్యార్థులకు ప్రాయోగిక పరిజ్ఞానం అందించేందుకు ఫీల్డ్ ట్రిప్స్, పరిశ్రమల సందర్శనలు చేపట్టడం ఉపయోగకరమని, విద్యార్థులు నిరంతర సాధనతో తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ, బీటెక్ పూర్తిచేసిన వారికి ప్రభుత్వ రంగంతో పాటు ప్రైవేటు పరిశ్రమల్లోనూ విస్తృత అవకాశాలు ఉన్నాయని వివరించారు. పరిశోధన, అభివృద్ధి రంగాల్లో విద్యార్థులు ప్రతిభ కనబరుస్తున్నారని, రాష్ట్ర, జాతీయ స్థాయి హ్యాకథాన్‌లు,



ఇన్నోవేషన్ పోటీల్లో విజయాలు సాధించారని తెలిపారు. కళాశాల ద్వారా 15కు పైగా నూతన ఆవిష్కరణలకు పేటెంట్లు పొందినట్లు, కేంద్ర ప్రభుత్వం నుంచి ఇంక్యుబేషన్ కేంద్రానికి అనుమతి లభించినట్లు వెల్లడించారు. పీఎం శ్రీ పాఠశాలల్లో ఆవిష్కరణలు, పరిశోధనలను ప్రోత్సహించేందుకు ఒక్కో పాఠశాలకు రూ.1,50,000 చొప్పున నిధులు అందించే కార్యక్రమంలో తమ కళాశాలకు అవకాశం దక్కిందన్నారు. కృత్రిమ మేధస్సు రంగంలో రానున్న మార్పులు, విద్యార్థులకు అందుబాటులో ఉండే అవకాశాలను వివరించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన బీటెక్ విద్యార్థులతో పాటు క్రీడా పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేష్, ఏవో సురేష్, డాక్టర్ నటరాజన్, రాజిరెడ్డి, చొప్పరి వంశీ, ఈఈఈ హెచ్ఓడీ వంశీ, ఈసీఈ హెచ్ఓడీ ప్రభాకర్, సీఎస్ఈ హెచ్ఓడీ స్వాతి, ఏఐఎంఎల్ హెచ్ఓడీ లక్ష్మి, హెచ్‌అండ్‌ఎస్ హెచ్ఓడీ పద్మిని, ఎంబీఏ హెచ్ఓడీ డాక్టర్ ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

పుష్కరాల పనులు గడువులోగా పూర్తి చేయాలి

అధికారులకు ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ ఆదేశం
పెద్దపల్లి ఏర్పాట్లపై కార్యాచరణ రూపొందిస్తున్నాం: కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: గోదావరి పుష్కరాలు 2027ను ప్రశాంతంగా నిర్వహించి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ అధికారులను ఆదేశించారు. సోమవారం దేవాదాయ కమిషనర్ హనుమంతరావుతో కలిసి వివిధ జిల్లాల కలెక్టర్లు, శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఏర్పాట్ల పురోగతిని సమీక్షించారు. పెద్దపల్లి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుంచి కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు. భూసేకరణ, పుష్కర ఘాట్ల అభివృద్ధి, రహదారుల నిర్మాణం, మౌలిక వసతులు, అదనపు పనుల ప్రతిపాదనలు, టెండర్ల స్థితిగతులను సమీక్షించిన ప్రిన్సిపల్ సెక్రటరీ.. పనుల్లో జాప్యం జరగకుండా శాఖల మధ్య సమన్వయం పెంచాలని సూచించారు. ప్రతి పనికి లక్ష్యాలు, గడువులు నిర్ణయించి నిరంతరం పర్యవేక్షించాలని, టెండర్లు పూర్తయిన పనులను వెంటనే ప్రారంభించాలని స్పష్టం చేశారు. భూసేకరణకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వుల అమలు, ప్రభుత్వ ఆమోదం, సెక్షన్ 10ఏ మినహాయింపు, ఇతర అనుమతుల కోసం పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. కొత్త ఘాట్ల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించేటప్పుడు భక్తుల సంఖ్య, ప్రస్తుతం ఉన్న ఘాట్ల సామర్థం, నదీ ప్రవాహం, రహదారి సౌకర్యాలు, భద్రత వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని తెలిపారు. అవసరానికి మించి కొత్త నిర్మాణాలు చేపట్టకుండా ఉన్న ఘాట్ల మరమ్మతులు, విస్తరణ, అప్రోచ్ రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో ఘాట్ల అభివృద్ధి, అప్రోచ్ రోడ్లు, తాగునీరు, విద్యుత్ దీపాలు, పారిశుద్ధం, రాకపోకల నిర్వహణ, భద్రతపై సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. భూసేకరణ, అనుమతులు, టెండర్లలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించి పనులు గడువులోగా పూర్తయ్యేలా పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు.





35 ఏళ్ల సేవలకు పోలీస్ శాఖ ఆత్మీయ వీడ్కోలు

ఉద్యోగ విరమణ పొందిన హోంగార్డు బి. వెంకటిరామగుండం
పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆధ్వర్యంలో సత్కారం

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: పోలీస్ శాఖలో 35 ఏళ్ల పాటు అంకితభావంతో సేవలందించిన మంచిర్యాల సబ్‌యూనిట్ హోంగార్డు బి. వెంకటికి రామగుండం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు పలికారు. హెచ్‌జీ1071గా విధులు నిర్వహించిన వెంకటి ప్రస్తుతం మంచిర్యాల ఫింగర్ ప్రింట్ కార్యాలయంలో సేవలందిస్తున్నారు. ఆయన ఉద్యోగ విరమణ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆయన సేవలను అభినందిస్తూ పూలమాల వేసి, శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. 35 ఏళ్ల పాటు పోలీస్ శాఖలో నిబద్ధతతో పనిచేసిన ఆయనను అభినందించిన కమిషనర్, ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన) కె. శ్రీనివాస్, ఆర్ ఐ పెద్దన్న, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, మంచిర్యాల జిల్లా హోంగార్డ్ ఇన్‌చార్జ్ ఏ ఆర్ ఎస్ ఐ బి. రాంసింగ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా విద్యార్థుల భద్రతపై బాధ్యతగా స్పందించాలి

అయ్యప్ప టెంపుల్ చౌరస్తాలో మహిళా మోర్చా ఆందోళన
ఎంపీ రాజీనామాకుడిమాండ్

పెద్దపల్లి, ప్రభాతవార్త: మహిళలపై వేధింపుల ఆరోపణల విషయంలో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలని, మహిళల భద్రతపై కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ప్రకటన చేయాలని బీజేపీ మహిళా మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. జే ఎన్ యూలో మహిళా విద్యార్థులపై లైంగిక వేధింపులకు సంబంధించిన ఆరోపణలపై స్పందిస్తూ, జిల్లా అధ్యక్షురాలు వడ్డేపల్లి భారతి ఆధ్వర్యంలో అయ్యప్ప టెంపుల్ చౌరస్తా వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఇన్నర్ మణిపూర్ ఎంపీ డాక్టర్ అంగోమ్చా బిమోల్ అకోయిజామ్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. భారతి మాట్లాడుతూ, మహిళా విద్యార్థులతో అనుచితంగా ప్రవర్తించారనే ఆరోపణలు ఎంపీపై రావడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. విశ్వవిద్యాలయ అంతర్గత కమిటీ విచారణ, చర్యలకు సంబంధించిన నివేదికల నేపథ్యంలో ఈ అంశంపై నాయకులు బాధ్యతాయుతంగా స్పందించాలని కోరారు. మహిళల హక్కులు, రాజ్యాంగ పరిరక్షణ గురించి మాట్లాడే రాహుల్ గాంధీ మహిళల ఆత్మగౌరవం, భద్రతకు సంబంధించిన అంశంపైనా తన వైఖరిని వెల్లడించాలని అన్నారు. ఆరోపణలపై నిష్పక్షపాతంగా స్పందించడంతో పాటు ఎంపీ అంగోమ్చా బిమోల్ అకోయిజామ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాతంగి రేణుక మాట్లాడుతూ, మహిళా విద్యార్థుల భద్రతకు సంబంధించిన అంశాన్ని నిర్లక్ష్యం చేయరాదని, కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన సమాధానం ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ నిరసనలో మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శులు సుల్వ పద్మ, బండారి లత, ఉపాధ్యక్షులు ఎల్తూరి సరిత, జనగామ సుజాశ్రీ, అధికార ప్రతినిధి వసంత లక్ష్మి, దాసరి సుశీల, ఇరుగురాల శారద, దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



జాతీయ రహదారి స్థల అక్రమణల తొలగింపు

నాగారం అక్టోబర్ 12 ప్రభాతవార్త.



మండల పరిధిలోని నాగారంబంగ్లాలో సూర్యాపేట-జనగామ జాతీయ రహదారి వెంట రహదారి స్థలాన్ని ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను, దుకాణాల పేర్లను సూచించే సూచిక బోర్డులను సోమవారం జాతీయ రహదారి, గ్రామపంచాయతీ అధికారులు తొలగించారు. ఈ సందర్భంగా నేషనల్ హైవే 365 ప్రాజెక్టు మేనేజర్ రామ్‌కుమార్ మాట్లాడుతు జాతీయ రహదారి వెంట ఉన్న స్థలాలను ఆక్రమిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం సర్పంచ్ బయ్యం సుజాతవెంకన్న, ఉపసర్పంచ్ చీరిక నరేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కిరణ్‌కుమార్, సిబ్బంది నాగాచారి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు నష్టపోకుండా పంటల సాగు పై నిర్ణయం తీసుకోవాలి. అదనపు కలెక్టర్ బి. హరి సింగ్.సూర్యాపేట రూరల్, అక్టోబర్ 12(ప్రభాతవార్త): రైతులు నష్టపోకుండా పంటల సాగు పై నిర్ణయం తీసుకోవాలని అదనపు కలెక్టర్ బి. హరి సింగ్ అన్నారు. సోమవారం రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా కేసారం రైతు వేదికలో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, వ్యవసాయ నిపుణులు ఉన్నతాధికారులు రైతులతో మాట్లాడి యసంగి పంటల సాగుపై పలు సూచనలు అందించారని తెలిపారు. సూపర్ ఎల్ నినో ప్రభావం నీటి లభ్యత తగ్గే అవకాశం ఉందని, భూగర్భ జలాలు ఇప్పటికే తగ్గిపోవడంతో పాటు రానున్న రోజుల్లో విద్యుత్ సరఫరా పై నా ఒత్తిడి ఉండవచ్చని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో యాసంగిలో అధిక నీటిఅవసరం ఉన్న వరి పంటలను సాగు చేయకుండా రైతులు జాగ్రత్తవహించాలని సూచించారు. తక్కువ నీటితో 45 నుంచి 60 రోజుల్లో పంట చేతికొచ్చే పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని, తగినంత నీటి లభ్యత లేని ప్రాంతాల్లో పంటలు సాగు చేయకుండా ఉండాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమంలో ద్వారా రైతులకు పంటలు ఎంపిక, నీటి లభ్యత, ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించాలని రైతులకు సూచించారు. రానున్న యాసంగి సీజన్లో రైతులు పంటలు సాగు చేసి నష్టపోకుండా చూడడమే ప్రభుత్వ లక్ష్యమని ఆ దిశగా జిల్లా యంత్రాంగం గురిచేసిందని తెలిపారు. అనంతరం ఈ వీడియో కాన్ఫరెన్స్లో ఆర్డిఓ వేణుమాధవ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జి శ్రీధర్ రెడ్డి, డిపిఓ యాదగిరి, హార్టికల్చర్ అధికారి నాగయ్య, డిప్యూటీ తాసిల్దార్ లాల్, మండల వ్యవసాయ అధికారి బి కృష్ణ సందీప్, ఎంపీడీవో బాలకృష్ణ, ఏఈఓ ముత్తయ్యగ్రామ సర్పంచ్ రేఖ రమణ సతీష్, సంబంధిత శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు,

ఈచలాన్ లింకులతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



సోషల్ మీడియాలో 'ఆర్‌టీఓ ట్రాఫిక్ ఈచలాన్'పేరుతో వచ్చే అనుమానాస్పద ఏపీకే ఫైళ్లు,లింకులను ఓపెన్ చేయవద్దని ఎస్సై ఉపేంద్ర చారి సోమవారం మండల ప్రజలకు సూచించారు.వీటి ద్వారా సైబర్ నేరగాళ్లు మొబైల్ ఫోన్లలోకి చొరబడి వ్యక్తిగత,బ్యాంకు ఖాతాల వివరాలను దొంగిలించే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ట్రాఫిక్ చలాన్ల వివరాలను అధికారిక మార్గాల్లోనే పరిశీలించాలని కోరారు.సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని లేదా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు.ఎలాంటి మోసాలకు గురైన వెంటనే పోలీసులను ఆశ్రయించాలని ఎస్ ఐ సూచించారు.

బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 17 ఫిర్యాదులు జిల్లా ఎస్పీ మహేష్ బి గితే స్వీకరించారు. ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు.

వికాస్ డిగ్రీ కాలేజీలో బతుకమ్మ వేడుకలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: సిరిసిల్ల పట్టణం లోని వికాస్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ జగన్ గౌడ్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు . కాలేజీలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలకు ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ హాజరయ్యారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతితో మనకున్న అనుబంధానికి ప్రతీక అని వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి ఆటపాటలతో జరుపుకునే ఈ పండుగ మన తెలంగాణ సంస్కృతికి ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపునిస్తుందని మున్సిపల్ చైర్పర్సన్ తెలిపారు. పండగ యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలుపుతూవిద్యార్థులు చదువుతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల ప్రాముఖ్యతను తెలుసుకోవాలని అన్నారు.

ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి



సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ప్రజల నుంచి 129 దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రజావాణి కి వచ్చే దరఖాస్తులు నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని ఆదేశించారు. సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 07 దరఖాస్తులు రాగా, ఆయా శాఖల అధికారులకు అందజేసి.. పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 01 దరఖాస్తు రాగా, ఆయా శాఖల అధికారులకు అందజేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఐడీఓసీ ప్రజావాణిలో జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బియ్యాల జనార్దన్ రావు జయంతి వేడుకలు

కొత్తగూడ అక్టోబర్ 12 ప్రభాతవార్త :

బియ్యాల జనార్దన్ రావు జయంతి వేడుకలను బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు మాట్లాడుతూ..ప్రొఫెసర్ బియ్యాల జనార్ధన్‌రావు (ఆదివాసీల ఆత్మబంధువు, ప్రముఖ మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు మరియు విద్యావేత్త అన్నారు. జననం విద్యుభ్యాసం ఆయన అక్టోబర్ 12, 1955న ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలోని మహబూబాబాదు జిల్లా, నెల్లికుదురు మండలం, మునిగలవీడు గ్రామంలో కిషన్‌రావు, అంజనమ్మ దంపతులకు జన్మించారన్నారు ఉన్నత విద్య కాకతీయ విశ్వవిద్యాలయంలో విద్యాభ్యాసం పూర్తి చేశారు. గిరిజన భూముల పరాయీకరణ అనే అంశంపై లోతుగా పరిశోధన చేసి,1985లో పీహెచ్‌డీ పట్టా పొందారు. ఈ ఘనత సాధించిన తొలి గిరిజనేతర వ్యక్తిగా ఆయన నిలిచారని అన్నారు. వృత్తి జీవితం కాకతీయ విశ్వవిద్యాలయంలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా, ప్రొఫెసర్‌గా మరియు హెచ్ఓడీగా

దసరా పండుగ ఏర్పాట్లు ఘనంగా నిర్వహించాలి

భువనగిరి రూరల్ అక్టోబర్ 12 ప్రభాతవార్త



విజయదశమి సందర్భంగా భువనగిరి జిల్లా కేంద్రంలో ప్రతి సంవత్సరం లాగానే 22వ వార్డు పరిధిలోని బ్రహ్మంగారి దేవాలయం ముందు దసరా పండగ ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని స్థానిక కౌన్సిలర్ జాలిగం విగ్నేష్ సోమవారం మున్సిపల్ కమిషనర్, చైర్ పర్సన్ లకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయంలో దసరా రోజున జమ్మి పూజకు పట్టణ ప్రజలు,వేలాది మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, ప్రజల భద్రత, సౌకర్యాలతో పాటు ఆలయ పరిసర ప్రాంతాల పారిశుధ్య పనులు, లైటింగ్, ప్రజల రక్షణ, రద్దీని నియంత్రించుటకు బారికేడింగ్ ఏర్పాటు, త్రాగునీటి సౌకర్యం, ఇతర ఏర్పాట్లను చేయాలని కోరడంతో సానుకూలంగా స్పందించినట్లు కౌన్సిలర్ తెలిపారు.

ఉపాధ్యాయులకు రక్షణ చట్టం అమలు చేయాలి

భువనగిరి రూరల్ అక్టోబర్ 12 ప్రభాతవార్త



ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు రక్షణ చట్టాన్ని అమలు చేయాలని బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడాల జలంధర్ రెడ్డి కోరారు.సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న ఉపాధ్యాయులకు తగిన గౌరవం, ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు వారిపై దాడులు జరగకుండా కఠినమైన చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులపై దాడులు జరిగినప్పుడు సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, బాధిత ఉపాధ్యాయులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రైవేటు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం గుర్తించి, వారి హక్కులకు భరోసా కల్పించాలని కోరారు.

మహేశ్వర్ గౌడ్ దశదిన కర్మకు హాజరైన బీఆర్ఎస్ జిల్లా నాయకులు దావుల దంపతులు

జాజిరెడ్డిగూడెం, అక్టోబర్ 12 (ప్రభాత వార్త):



జాజిరెడ్డిగూడెం మండలం బొల్లంపల్లి గ్రామంలో చైతన్య భారతి పాఠశాల కరస్పాండెంట్, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కేసగాని మహేశ్వర్ గౌడ్ దశదిన కర్మ సందర్భంగా సోమవారం బీఆర్ఎస్ జిల్లా నాయకులు, మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పీటీసీ దావుల మనీషా వీరప్రసాద్ యాదవ్ దంపతులు హాజరై నివాళులర్పించారు. మహేశ్వర్ గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వల్లపు గంగయ్య, సర్పంచులు కర్నాటి వెంకన్న, నున్న యాదగిరి, మేడి వీరస్వామి, బొల్లంపల్లి బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గోసుల విజయ్, లింగంపల్లి రవీందర్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

సద్దుల బతుకమ్మ సంబరాలకు ముమ్మరంగా ఏర్పాట్లు

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో సర్పంచ్‌రేండ్ల శారద కుమారస్వామి ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సంబరాల కోసం ముమ్మరంగా ఏర్పాట్లు చేయిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం గ్రామంలోని పెద్దమోరి మూల వాగు వద్ద గల బతుకమ్మ ఘాట్‌ను వేడుకల కోసం సిద్ధం చేస్తున్నారు. మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ సద్దుల బతుకమ్మ పండుగకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా ఘాట్ పరిసరాలను శుభ్రం చేయిస్తూ, లైటింగ్ మరియు ఇతర కనీస వసతులను కల్పిస్తున్నారు.ఈ ఏర్పాట్లను పర్యవేక్షి ంచే కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొని తగిన సూచనలు చేశారు. గ్రామంలో పండుగ వాతావరణం ఉట్టిపడేలా, ప్రజలందరూ సంతోషంగా వేడుకల్లో పాల్గొనేలా అన్ని చర్యలు



తీసుకుంటున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కప్ప మహేందర్, వార్డు సభ్యులు మల్యాల పద్మ గోనే రాము, తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కుపై అవగాహన

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు

నాగేపల్లి గ్రామంలో ఘనంగా సమాచార హక్కు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

రామగిరి ప్రభాతవార్త

సమాచార హక్కు చట్టం ఆవిర్భావ దినోత్సవం రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటడంతో పాటు గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు, సిబ్బందిని సన్మానించారు. సమాచార హక్కు చట్ట సాధన కమిటీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు పాండ్రాల రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్ యాదవ్, ఉప సర్పంచ్ యాసం సతీష్, పంచాయతీ కార్యదర్శి పాదం స్వప్న, ఏఎన్ఎం రాణి, ఆశా కార్యకర్తలు తులసిని శాలువాలతో సత్కరించారు. సమాజంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన పెంపొందించడం, ప్రజలకు తమ హక్కుల గురించి తెలియజేయడం, పారదర్శకతను ప్రోత్సహించడం లక్ష ్యంగా కమిటీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సభ్యులు తెలిపారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటి వాటిని పెంచే బాధ్యతను కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రజాసేవలో భాగస్వాములవుతున్న గ్రామస్థాయి



ప్రజాప్రతినిధులు, సిబ్బందిని ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జ్ తోగరి సురేష్, జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జ్ కొమురోజు సురేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేగోలపు సురేష్, జిల్లా అధికార ప్రతినిధి కాశేపేట శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షుడు యాసం శ్రావణ్, ఆర్ల సనిల్, జిల్లా కార్యదర్శి బూడిద అనిల్, జిల్లా కో కన్వీనర్ మిట్ట సాయి పాల్గొన్నారు. మంథని నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రామడుగు శ్రీనివాస్, ఇన్‌చార్జ్ సాయి చరణ్, ఉపాధ్యక్షుడు బూడిద రాజు, రామగుండం డివిజన్ ఉపాధ్యక్షుడు పెద్దపల్లి రామచందర్, మంథని డివిజన్ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ ఎల్పుల సామ్రాట్ తదితరులు పాల్గొన్నారు.

నాయకపోడ్ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడిగా కొలకాని సమ్మయ్య

మంథని రూరల్ ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర నాయకపోడ్ సేవా సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా భటుపల్లి గ్రామానికి చెందిన కొలకాని సమ్మయ్యను సోమవారం నియమించారు. మంథని మండలం బట్టుపల్లి గ్రామానికి చెందిన కొలకాని సమ్మయ్యను రెండు సంవత్సరాల కాలానికి మంథని మండల అధ్యక్షులు గా నియమిస్తూ రాష్ట్ర కమిటీ నియామక పత్రాన్ని అందజేసింది. రాష్ట్ర అధ్యక్షులు మెసినేని రాజయ్య, కార్యనిర్వాహక అధ్యక్షులు గాండ్ల రామచందర్, పోలం మల్లేష్ ఆధ్వర్యంలో ఈ నియామకం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన సమ్మయ్య మాట్లాడుతూ.. నాయకపోడ్ కుటుంబ జాతి అభివృద్ధి కోసం



కృషి చేస్తానని, సంఘ నియమాలకు కట్టుబడి నిస్వార్థంగా పనిచేస్తానని ప్రతిజ్ఞ చేశారు. సమ్మయ్య నియామకం పట్ల మాజీ సర్పంచ్ బందెలు లక్ష ్మణ్, బట్టుపల్లి గ్రామస్తులు హర్షణ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు పాల్గొన్నారు.

మంథనిలో రైస్ మిల్లు అక్రమాలు బట్టబయలు

రూ.12 కోట్ల ధాన్యం మాయం?

మంథని రూరల్ ప్రభాతవార్త

:రైతులు పండించిన ధాన్యాన్ని దోచుకుంటూ కోట్లు గడిస్తున్న రైస్ మిల్లుల దోపిడీ మంథనిలో బయటపడింది. పట్టణంలోని పవనసుత రైస్ మిల్లులో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా భారీ అక్రమాలు వెలుగు చూశాయి. 202122 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం ఈ ఒక్క మిల్లుకే ఖరీఫ్, రబీకి కలిపి 4211 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కేటాయించింది. దీని విలువ అక్షరాలా రూ. 12 కోట్లు. కానీ మిల్లులో తనిఖీ చేయగా సీఎంఆర్ కు సంబంధించిన ఒక్క గింజ ధాన్యం కూడా నిల్వ లేదు. అంటే ప్రభుత్వం ఇచ్చిన 12 కోట్ల ధాన్యం ఏమైంది? బహిరంగ మార్కెట్ లో అమ్మేసి సొమ్ము జేబులో వేసుకున్నారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ రమేష్ మాట్లాడుతూ "డీజీ దేవేంద్ర సింగ్ ఆదేశాల మేరకు ఫిర్యాదులపై తనిఖీ



చేశాం. మిల్లులో నిల్వలు లేవు. ఇంత భారీగా ధాన్యం కేటాయించిన డీఎం పాత్రపై కూడా విచారణ చేసి ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తాం" అని తెలిపారు. రైతులు ఎండనక వాననక పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం మిల్లులకు ఇస్తే, మిల్లర్లు బియ్యం ఇవ్వకుండా ఇలా మాయం చేయడం సరైనదేనా? ఇలాంటి మిల్లులపై కఠిన చర్యలు తీసుకొని లైసెన్స్ రద్దు చేయాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ తనిఖీల్లో తహసీల్దార్ రామకృష్ణ, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ మిర్యాల రాజిరెడ్డి పాల్గొన్నారు.

నకిలీ ఓట్లు తొలగించవద్దా.. బీజేపీ మండల అధ్యక్షుడు రమణారెడ్డి

ఇల్లందుకుంట, ప్రభాతవార్త:

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై కాంగ్రెస్, ప్రతిపక్షాలు అనవసర గందరగోళం సృష్టిస్తూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నాయని బీజేపీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి ఆరోపించారు. నకిలీ ఓట్లు, మరణించిన వారి ఓట్లను తొలగించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ఎస్ఐఆర్ లక్ష ్యమన్నారు. ఓటర్ల జాబితా సవరణను రాజకీయం చేయడం సరికాదని పేర్కొన్నారు. ఎస్ఐఆర్‌పై



తప్పుడు ప్రచారాన్ని విడనాడాలని ప్రతిపక్షాలకు సూచించారు. ఈ సమావేశంలో నాయకులు కంకణాల రవీందర్ రెడ్డి, గుత్తికొండ రాంబాబు, తడిగొప్పుల రమేష్, చింతల ఐలయ్య, ఇంగ్లే ప్రభాకర్ రావు, రావుల అశోక్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

వరి వద్దు సరే.. రైతు బతికేదెలా



వేములవాడ రూరల్ ప్రభాత వార్త

వరి సాగు చేయవద్దంటూ సూచనలు చేస్తున్న ప్రభుత్వాలు.. రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై భరోసా కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికే పెట్టుబడి ఖర్చులు, ఎరువుల ధరలు, కూలీల కొరతతో ఇబ్బందులు పడుతున్న రైతులకు వరి సాగుపై ఆంక్షలు లేదా ఆంక్షల తరహా సూచనలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి.వరి సాగు వద్దని చెప్పడం మాత్రమే కాకుండా, ప్రత్యామ్నాయ పంటలకు గిట్టుబాటు ధర, కొనుగోలు హామీ, అవసరమైన విత్తనాలు, సాగు సలహాలు అందించాలి. రైతులు ఏ పంట సాగు చేసినా నష్టపోకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు.వరి సాగుపై నిర్ణయాలు తీసుకునే ముందు రైతుల పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలి. రైతులకు స్పష్టమైన మార్గదర్శకాలు, ఆర్థిక భరోసా కల్పించినప్పుడే వ్యవసాయం లాభసాటిగా మారుతుంది.

బతుకమ్మ ఉత్సవాలకు దేశాయిపల్లిలో

ఏర్పాట్లు బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండలంలోని దేశాయి పల్లిలో బతుకమ్మ ఉత్సవాలకు దేశాయిపల్లి గ్రామ సర్పంచ్ నిమ్మ భాగ్యలక్షి ్మ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నిమ్మ భాగ్యలక్షి ్మ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో మహిళలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా రాత్రిపూట లైట్లను ఆకర్షణీయంగా ఉండేందుకు అన్ని ప్రాంతాలలో బిగించినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధి లక్ష ్యంగా నిరంతరం పనిచేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



నూతనంగా ఎన్నికైన రెడ్డి సంఘం నాయకులకు సన్మానం

బోయిన్ పల్లి ప్రభాత వార్త

నూతనంగా బోయిన్ పల్లి మండల రెడ్డి సంఘం ఉపాధ్యక్షులు గుడి శ్రీనివాస్ రెడ్డి మండల కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన ఆముదాల లక్ష్మారెడ్డి గోగురి చంద్రారెడ్డికి తడగొండ గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు పాల్గొన్నారు.

అక్రమ మట్టి తవ్వకాలు 12 మంది అదుపులోకిజేసీబీ ఏడు ట్రాక్టర్లు సీజ్

మంథని రూరల్ ప్రభాతవార్త:

మంథని మండలం రచ్చపల్లి గ్రామ శివారులో సోమవారం ఉదయం అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తవ్వి తరలిస్తున్న 12 మందిని మంథని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం ఉదయం 7 గంటల సమయంలో రచ్చపల్లి గ్రామ శివారులోని ఓ వ్యవసాయ భూమిలో జేసీబీ సహాయంతో మట్టి తవ్వి ఏడు ట్రాక్టర్లలో తరలిస్తుండగా పెట్రోలింగ్ పోలీసులు గుర్తించారు. ట్రాక్టర్ ట్రిప్పునకు రూ.400 చొప్పున మట్టిని విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది.ఈ వ్యవహారంలో జేసీబీ యజమాని, డ్రైవర్‌తో పాటు ఏడు ట్రాక్టర్ల యజమానులు, డ్రైవర్లు కలిపి మొత్తం 12 మందిని అదుపులోకి తీసుకున్నారు. పంచనామా అనంతరం జేసీబీతో పాటు మట్టితో నిండిన ఏడు ట్రాక్టర్లను సీజ్ చేశారు.ఈ ఘటనపై మంథని పోలీస్ స్టేషన్‌లో కేసు